మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :186 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 8-10-2026 పేజీలు 15 వేల 5/-

ఢిల్లీ.. దద్దరిల్లె..

వరుసగా రెండో రోజూ ఇండి కూటమి ఎంపీల నిరసన

సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్

ఓ హోటల్‌లో భోజనానికి ఎంపీలకు ఖర్గే ఆహ్వానం

లంచ్ తర్వాత బస్సుల్లో జంతర్‌మంతర్‌వైపు కదిలిన నేతలు

అడ్డుకున్న పోలీసులు, భారీగా బలగాల మోహరింపు

బైఠాయించినరాహుల్ గాంధీ, ఇతర ఎంపీలు

నేడు ఢిల్లీలో భారీ నిరసనలకు ఇండి కూటమి ప్రణాళిక



న్యూఢిల్లీ, అక్టోబరు 7: మీడియా టుడే

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో వరుసగా రెండోరోజైన బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు కదం తొక్కాయి. ఇండియా కూటమి ఎంపీలు, నాయకుల నిరసన, బైఠాయింపు, నినాదాలు, పోలీసుల నిర్బంధం, అరెస్టులతో ఢిల్లీ మళ్లీ దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. వారిని, ఇతర నాయకులను పోలీసులు బలవంతంగా బస్సుల్లో తరలించారు. కొన్ని గంటలపాటు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి రాత్రి 8 గంటల సమయంలో విడిచిపెట్టారు. మంగళవారం ఎన్నికల సంఘం కార్యాలయ ముట్టడి యత్నం, అరెస్టుల పర్వం అనంతరం బుధవారం కూడా ఇండియా కూటమి ఆందోళనను కొనసాగించింది. అయితే, ఇది ముందస్తుగా ప్రకటించకుండా ఆకస్మికంగా జరగడం విశేషం. మధ్యాహ్న భోజనానికి సెంట్రల్ ఢిల్లీ జన్‌పథ్‌లోని 'సాగర్ రత్న హోటల్'కు రావాలని ఇండియా కూటమి ఎంపీలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు. లంచ్ మీటింగ్ అనుకొని మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయానికి ఎంపీలు భారీసంఖ్యలో హోటల్ వద్దకు చేరుకున్నారు. తొలుత దీని గురించి తెలియని పోలీసులు.. ఎంపీల చేరికతో అప్రమత్తమయ్యారు. పెద్దఎత్తున బలగాలు హోటల్ వద్దకు చేరుకున్నాయి. ఎంపీలు భోజనం చేసి హోటల్ నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో బయటకు రావటం ప్రారంభించారు. ఈలోపే అక్కడికి మూడు బస్సులు వచ్చాయి. రాహుల్, ప్రియాంక సహా ఎంపీలు అందరూ వచ్చి ఆ బస్సుల్లో ఎక్కారు. అక్కడి నుంచి జంతర్ మంతర్ దిశగా బస్సులు బయల్దేరాయి. అక్కడికి వెళ్లి నిరసన తెలపాలన్నది ఎంపీల వ్యూహం. కాంగ్రెస్ నేతలు అమరీందర్‌సింగ్, ఇమ్రాన్ మసూద్, దీపేందర్ హుడా, బీవీ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నేతలు బస్సులపై ఎక్కి త్రివర్ణ పతాకాలను ప్రదర్శించారు. బస్సులను ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవటం మొదలుపెట్టారు. ఆ మార్గంలో ఉన్న అశోకా రోడ్డు, టాల్‌స్టాయ్ లేన్ తదితర ప్రాంతాలలో పలు అంచెల బారికేడ్లు, పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించారు.

కుంటి సాకులు చెప్పకండి భట్టీ..!

ప్రెస్‌మీట్లు పెడితే కరెంట్ కష్టాలు తీరవు: హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 7 మీడియా టుడే



"విద్యుత్ సంక్షోభానికి సంబంధం లేని కాగితాలను చూపించి.. రాష్ట్రంలో కరెంటు కోతలే లేవని చెప్పడం మీకే చెల్లింది భట్టీ... కుంటి సాకులు చెప్పకండి.. అంటూ బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ప్రభుత్వం సక్రమంగా కరెంట్ సరఫరా చేస్తే రైతులు సబ్ స్టేషన్ల వద్దకు ఎందుకు వస్తారు? రోడ్లపై ధర్నాలెందుకు చేస్తారో చెప్పాలన్నారు. ప్రెస్‌మీట్లు పెట్టి.. మమ్మల్ని తిడితే కరెంటు కష్టాలు తీరవని, దిద్దుబాటు చర్యలపై దృష్టిపెట్టాలని బుధవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులపై ట్రూఅప్ చార్జీల పేరిట రూ.5,420 కోట్ల భారం మోపడం గురించి మేం ప్రశ్నిస్తే.. డిప్యూటీ సీఎం మాట్లాడకుండా వెళ్లిపోవడం ప్రజాపాలన అంటారా? అని ప్రశ్నించారు. తాను పక్కనే ఉండి... ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తామని అధికారులతో చెప్పించడం సిగ్గుచేటన్నారు. బొగ్గు నిల్వలు పెట్టుకోకుండా.. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి నిలపకపోవడంతో రైతులకు కరెంట్ సరఫరా చేయడంలేదని ఆరోపించారు.ఎల్‌నినో సాకు చెబుతూ యాదాద్రిలో 3000, భద్రాద్రిలో 540, కేటీపీఎ?సలో 800 మెగావాట్ల చొప్పున విద్యుదుత్పత్తి ఆగిన మాట నిజం కాదా అన్నారు. రాష్ట్రంలో మొత్తంగా 140 మిలియన్ యూనిట్ల కెపాసిటీ ఉంటే 89 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు మీరే చెప్పారు కదా.. ఇది మీ వైఫల్యం కాదా అని నిలదీశారు. ట్రూఅప్ చార్జీల పేర ప్రజలపై వేస్తున్న భారాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ విలీనం కాంగ్రెస్‌తోనే సాధ్యం: మహేశ్‌గౌడ్..

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 7 మీడియా టుడే



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్, సీబీఎస్‌లో టిడబ్ల్యూయు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 97 డిపోల్లో జరుగుతున్న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో టిడబ్ల్యూయుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ మద్దతిస్తున్న తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టిడబ్ల్యూయు) బాణం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కార్మికులను కోరారు. టిడబ్ల్యూయు అధ్యక్షుడు మొగిళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఈ.అశ్వత్థామరెడ్డిని ప్రకటించారు. ఈ సభలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరామ్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓంకారేశ్వరాలయానికి.. రూ.948.65 కోట్లు

మంచిరేవులలో ఆలయ సముదాయం,

రోడ్డు నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లు మంజూరు

నిర్మాణానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చైర్మన్‌గా ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్

హైదరాబాద్/నార్సింగి, అక్టోబరు 7 మీడియా టుడే

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలో నిర్మించనున్న శ్రీ ఓంకారేశ్వర ఆలయ సముదాయ నిర్మాణానికి, దానిని కలిపే ఆరు లేన్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,108.27 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఇందులో భాగంగా ఆలయ సముదాయానికి రూ.948.65 కోట్లు, రోడ్డు నిర్మాణానికి రూ.159.62 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ బుధవారం జీవో జారీ చేసింది. మూసీ నది ఒడ్డున గల చారిత్రక శ్రీ వీరభద్ర స్వామి ఆలయం పక్కన ఓంకారేశ్వర ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నారు.

ఓంకారేశ్వర ఆలయంతోపాటు ఉప ఆలయాలుగా శ్రీ వీరభద్రుడు, భద్రకాళి, లలితా త్రిపురసుందరి, బాలగణపతి, బాలసుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను కూడా నిర్మించనున్నారు. మహామండపం, నంది మండపం, ప్రాకారాలు, రాజగోపురం, యాగశాల, పుష్కరిణి, భారీ మహాశివుడి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనన్నారు. ఓంకారేశ్వర ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ చైర్మన్‌గా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ కో చైర్మన్‌గా, ఎంఆర్‌డీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కన్వీనర్‌గా, ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్ సభ్యునిగా, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి స్థపతి సభ్యునిగా, ప్రభుత్వ అడిషనల్ సెక్రటరి ఫైనాన్స్‌ను మరో సభ్యునిగా నియమించారు. దేవాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ అధికారుల బృందం ప్రత్యేక కమిటీగా పనిచేస్తుంది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరి జయేశ్ రంజన్ జీవో జారీ చేశారు.

గతంలో రూ.700 కోట్లతో అంచనా

సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది మార్చి 28న మంచిరేవులలో ఓంకారేశ్వర ఆలయ పునర్నిణానికి శంకుస్థాపన చేశారు. అప్పట్లో 8 ఎకరాల్లో రూ.700 కోట్ల అంచనాతో ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.



జాతీయస్థాయి కుంభకోణాలపై దృష్టి పెట్టండి

చెన్నై, అక్టోబరు 7 మీడియా టుడే



ప్రైవేట్ వ్యక్తుల వ్యక్తిగత ఆస్తుల వివాదాలలో అక్రమ నగదు బదిలీ చట్టాన్ని ప్రయోగించే బదులు(మనీలాండరింగ్ యాక్ట్) జాతీయ స్థాయిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, కుంభకోణాల కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కు మద్రాసు హైకోర్టు సూచించింది. ప్రైవేటు వ్యక్తుల మధ్య తలెత్తిన ఆస్తుల వివాదాలకు సంబంధించిన అక్రమ నగదు బదిలీ కేసులో నిందితుడిగా ఉన్న అలగప్పన్ అనే వ్యక్తికి బెయిలు మంజూరు చేస్తూ న్యాయమూర్తిజస్టిస్ ఎన్. రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు ఆస్తులకు సంబంధించి తలెత్తే వివాదాలలో మనీ లాండరింగ్ చట్టాన్ని ప్రయోగించకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి సందర్భాలలో సాధారణ క్రిమినల్, సివిల్ చట్టాలకు సంబంధించిన నిబంధనలను వర్తింపజేయాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను, జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేసే తీవ్రమైన నేరాల ద్వారా వచ్చే సొమ్మును అక్రమంగా బదిలీ చేయకుండా నిరోధించడానికే మనీ లాండరింగ్ యాక్ట్‌ను రూపొందించారని న్యాయమూర్తి తెలిపారు. ఈ చట్టం దర్యాప్తు సంస్థలకు విస్తృత అధికార పరిధిని కల్పించిన మాట వాస్తవమే అయినప్పటికీ.. అలాగని ప్రతి విషయంలోనూ చెలరేగిపోవడం సరికాదని హితవు పలికారు.

అబద్ధాలను పోగేసి బీఆర్ఎస్ దుష్ప్రచారం

యాదాద్రిలో యూనిట్ ఉత్పత్తి ఖర్చు రూ.6.66

కేటీపీఎస్‌లో ఆ వ్యయం రూ.4.67 మాత్రమే

విద్యుత్ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించం: భట్టి

హైదరాబాద్, అక్టోబరు 7 మీడియా టుడే



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, విద్యుత్ సంస్థలపై బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు పోగేసి.. దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన ఆధారాలను ప్రజల ఎదుట ఉంచుతామని, యాదాద్రిపై వారానికి ఒకసారి వాస్తవాలను ప్రజాక్షేత్రంలో పెడతామని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో బుధవారం విద్యుత్ సంస్థల అధికారులతో కలిసి భట్టి విలేకరులతో మాట్లాడారు. బొగ్గు గనులు లేని చోట యాదాద్రి ప్లాంట్ పెట్టడంతో ఒక్కో యూనిట్ ఉత్పత్తికి రూ.6.66ఖర్చు వస్తోందని, అదే పిట్‌హెడ్ (బొగ్గు గనులు ఉండే ప్రాంతం)లో కట్టిన కేటీపీఎస్(పాల్వంచ)లో యూనిట్‌కు రూ.4.67, కేటీపీపీ(భూపాలపల్లి)లో యూనిట్‌కు రూ.4.97మేర ఖర్చవుతుందని చెప్పారు. బొగ్గు కేటాయింపులు, సరఫరా లింకేజీలను నిర్ధారించకుండానే యాదాద్రి ప్లాంట్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలు విని నవ్వాలో.. ఏడవాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. యాదాద్రి విద్యుత్‌ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే ప్రతి యూనిట్‌పైనా అదనపు భారం పడుతోందని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎ?సదే ఈ పాపమని విమర్శించారు. యాదాద్రికి ప్రత్యేకంగా కోల్ అలాట్‌మెంట్ తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా పీక్ విద్యుత్ డిమాండ్ దాదాపుగా 20 వేల మెగావాట్లకు చేరిందని, అయినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారు. డిస్కమ్‌లు, ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటీకరించబోతున్నారన్న ఆరోపణలను భట్టి ఖండించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని తాము భావిస్తున్నామని స్పష్టం చేశారు.

ఫ్రాన్స్‌ను వణికిస్తున్న బడిపిల్లలు

పాఠశాలల్లో సౌకర్యాలు, టీచర్ల కొరతపై మహోద్యమం.. ఒక్క పాఠశాలలో మొదలై దేశవ్యాప్తంగా విస్తరణ



ప్యారిస్, అక్టోబరు 7: మీడియా టుడే

ఫ్రాన్స్‌ను పాఠశాల విద్యార్థులు వణికిస్తున్నారు. జెన్ ఆల్ఫా దెబ్బకు అక్కడి ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఒక్క పాఠశాలలో ప్రారంభమైన నిరసన.. దావానలంలా దేశం మొత్తాన్ని చుట్టుముట్టింది. ప్రభుత్వాన్నే కదిలిస్తున్న ఈ ఉద్యమకారులంతా 15-18 ఏళ్లలోపు వారే. టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ సోషల్‌మీడియా వేదికలనే ప్రధాన ప్రచార మాధ్యమాలుగా చేసుకొని దేశంలోమూలలా వీధులను ముంచెత్తుతున్నారు. ఉద్యమంపై ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రభుత్వం కఠిన అణచివేతకు దిగింది. ఇప్పటివరకు దాదాపు 6వేల మందిని అరెస్టు చేసింది. దీంతో ఉద్యమం తీవ్రంగా, హింసాత్మకంగా మారింది.ఫ్రాన్స్‌లో పాఠశాల విద్యలో వివిధ స్థాయిలు ఉంటాయి. 3-6 ఏళ్ల పిల్లలు చదివే పాఠశాలను ఎకోల్ మాటెర్నెల్ (కిండర్‌గార్డెన్) అంటారు. 1నుంచి 5వ తరగతి వరకు ఉండే పాఠశాలను ఎకోల్ ఎలిమెంటైర్ అంటారు. 6 నుంచి 9 తరగతుల పాఠశాలను కాలేజ్ అంటారు. 10 నుంచి 12వ తరగతి వరకు ఉన్న పాఠశాలను లీసే అంటారు. ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్న ఉద్యమం చేస్తున్న విద్యార్థులంతా ఈ లీసే స్థాయివారే. ఫ్రాన్స్‌లో 3,700 లీసే పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ఎక్కువశాతం పాత భవనాల్లో అంతంత మాత్రం సౌకర్యాలతోనే నడుస్తున్నాయి. ప్రధాన నగరాల్లో ధనికుల పిల్లలు చదివే పాఠశాలల్లో మాత్రమే మంచి సౌకర్యాలు ఉన్నాయి. ఒక్కో క్లాసులో 32 నుంచి 35 మంది విద్యార్థులు ఉంటారు. ఈ స్కూళ్లలో టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. ఈ సమయంలోనే ఫ్రాన్స్ ప్రభుత్వం ఆర్థిక పొదుపు చర్యల్లో భాగంగా టీచర్ల మూలవేతనాల్లో కోత విధించాలని నిర్ణయించింది. దీనిని వ్యతిరేకిస్తూ ప్యారిస్ సమీపంలోని సెయింట్ ఎక్సుపెరీ లీసే స్కూల్‌లో గత నెల 21న టీచర్లు ధర్నాకు దిగారు. ఆ పాఠశాలలో టీచర్ల కొరత కూడా తీవ్రంగా ఉండటంతో కొత్త టీచర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. వారికి విద్యార్థులు కూడా జతకలవటంతో స్కూలు మూతపడింది. స్పందించిన అధికారులు ఆ పాఠశాలకు కొత్త టీచర్లను పంపారు. అంతటితో సమస్య తీరిందని అనుకున్నారు. కానీ, మరుసటి రోజు నుంచే ఇతర ప్రాంతాల్లోని లీసే స్కూళ్లలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి రోడ్లపైకి వచ్చారు. ఈ నిరసనలు అత్యంత వేగంగా దేశమంతా వ్యాపించాయి. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలని, కొత్త టీచర్లను నియమించాలని, సెలవుల్లో ఉన్న టీచర్ల స్థానంలో కొత్తవారిని పంపాలని డిమాండ్ చేస్తూ వేలమంది విద్యార్థులు భారీ ప్రదర్శనలు నిర్వహించటం మొదలుపెట్టారు. పోలీసులు ఈ నిరసనలను మొదట తేలిగ్గా తీసుకొని, విద్యార్థులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు.

101 మంది నిందితులు,17 కోట్లు

ఉద్యోగులు మాజీ సైనికుడు సైబర్ నెట్‌వర్క్‌లో ఎలా చేరారు??

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో TGCSB దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో జరిపిన భారీ సోదాల్లో రూ. 17 కోట్ల సైబర్ మోసానికి సంబంధించి 101 మందిని అరెస్ట్ చేసింది.



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 07:

సైబర్ నేరాల దర్యాప్తులో మోసగాళ్లకు డబ్బు తరలించడంలో సహాయం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కార్పొరేట్ ఉద్యోగి, ఒక మాజీ సైనికుడు, ఒక ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగి, ఒక ఎంబీఏ పట్టభద్రుడు, ఇంకా ఎన్జీవోల పేర్లతో తెరిచిన ఖాతాలు వంటి అసాధారణ వ్యక్తుల కలయిక బయటపడింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాల వ్యాప్తంగా రెండు వారాల పాటు నిర్వహించిన ఆపరేషన్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) 18 మంది మహిళలతో సహా 101 మందిని అరెస్టు చేసింది. దర్యాప్తు అధికారులు సుమారు ?17 కోట్ల మోసపూరిత లావాదేవీలను గుర్తించి, భారతదేశవ్యాప్తంగా 1,172 సైబర్ నేరాల లింకులను కనుగొన్నారు.

మరి ఈ నెట్‌వర్క్ ఎలా పనిచేసింది

దర్యాప్తు అధికారుల ప్రకారం, దీనికి సమాధానం 'మ్యూల్ బ్యాంక్ ఖాతాలు' (రహస్యంగా పనిచేసే బ్యాంకు ఖాతాలు)లో ఉంది.సైబర్ మోసగాళ్లు ఏజెంట్లు మరియు మధ్యవర్తుల ద్వారా బ్యాంకు ఖాతాలను సంపాదించి, బాధితుల నుండి తీసుకున్న డబ్బును స్వీకరించడానికి, బదిలీ చేయడానికి మరియు ఉపసంహరించుకోవడానికి వాటిని ఉపయోగించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఖాతాదారులు మరియు మధ్యవర్తుల ఖాతాల ద్వారా మళ్లించిన మోసపూరిత మొత్తంలో 5% వరకు వారికి కమీషన్లు చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆ తర్వాత ఆ డబ్బును ఏటీఎం విత్‌డ్రాయల్స్, బల్క్ ట్రాన్స్‌ఫర్‌లు మరియు విదేశాలకు సంబంధించిన లావాదేవీల ద్వారా తరలించడంతో, ఆ జాడను కనుక్కోవడం మరింత కష్టమైంది.అరెస్ట్ అయిన 101 మందిలో, 19 మందిని ఏజెంట్లుగా మరియు 81 మందిని మ్యూల్ ఖాతాదారులుగా గుర్తించారు. ఈ లావాదేవీలలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్‌లు మరియు చెక్ బుక్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఖాతాల వెనుక ఉన్న ఆశ్చర్యకరమైన వివరాలు

ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల విస్తృత శ్రేణి ఈ దర్యాప్తులో ప్రత్యేకంగా కనిపిస్తోంది.టాటా క్యాపిటల్ ఉద్యోగి ఒకరు, కమీషన్ కోసం సైబర్ మోసగాళ్లకు మ్యూల్ ఖాతాలను ఏర్పాటు చేయడంలో ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగి, గ్రాడ్యుయేట్ అయిన ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతాను మోసపూరిత లావాదేవీల కోసం ఉపయోగించుకోవడానికి అనుమతించాడని, ఇతనికి భారతదేశవ్యాప్తంగా 50 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఒక మాజీ సైనికుడు సైబర్ క్రైమ్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు మరియు ఇతనికి ఆరు కేసులతో సంబంధం ఉంది. ఫిల్మ్ టెక్నాలజీలో డిప్లొమా ఉన్న మరో నిందితుడికి 26 కేసులతో సంబంధం ఉండగా, ఎం.కామ్ అర్హత కలిగిన ఒక వ్యాపారవేత్తకు 34 కేసులతో సంబంధం ఉంది.టీజీసీఎస్‌బీ ప్రకారం, మంజు గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో మార్కెటింగ్ హెడ్‌గా పనిచేస్తున్న ఒక ఎంబీఏ గ్రాడ్యుయేట్‌కు 15 కేసులతో సంబంధం ఉంది.సైబర్ క్రైమ్ నిధులను స్వీకరించడానికి, బదిలీ చేయడానికి ఎన్‌జీఓ ట్రస్ట్ ఖాతాలను దుర్వినియోగం చేసినట్లు కూడా దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఈ ఖాతాలకు భారతదేశవ్యాప్తంగా 60 కేసులతో సంబంధం ఉంది.

రాష్ట్ర సరిహద్దులు దాటిన నెట్‌వర్క్

టీజీసీఎస్‌బీకి చెందిన ఏడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో నమోదైన 51 కేసులకు సంబంధించి ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టు అయిన నిందితులలో 50 మందికి ఒక్కొక్కరికి ఐదుకు పైగా నేర సంబంధాలు ఉన్నాయి.మరిన్ని అంతర్రాష్ట్ర మరియు అంతర్జాతీయ సంబంధాలను వెలికితీసేందుకు తమ దర్యాప్తు కొనసాగుతోందని టీజీసీఎస్‌బీ తెలిపింది. నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, టాస్క్-ఆధారిత ఆదాయ పథకాలు మరియు "డిజిటల్ అరెస్టు" స్కామ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలను 1930 హెల్ప్‌లైన్ లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా నివేదించాలని అది పౌరులను కోరింది

ముసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి

- భూసేకరణ అంశాలపై కలెక్టర్‌తో ఉప్పల్ ఎమ్మెల్యే భేటీ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 07:

ముసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ, ల్యాండ్ పూలింగ్, భూ యజమానులకు కల్పించాల్సిన ప్రయోజనాలు తదితర అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జి.ఓ .వీం.చీశీ.240, హీూ అండ్ ఖణ (గ్రశ్రీవ్ర.1) డిపార్ట్మెంట్ , తేదీ 19-09-2026 ద్వారా ముసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఏరియాలో ల్యాండ్ పూలింగ్ అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు.ముసీ ప్రాజెక్టు పరిధిలో పటా భూములు, బఫర్ ఏరియా, రివర్ బెడ్,ఖీూ ప్రాంతాలు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు తదితర వివిధ రకాల భూములు ఉన్నందున, ఆయా భూ యజమానులు, రైతులు, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ప్రత్యేకంగా భూ యజమానులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు/డెవలప్ చేయగల భూమి కేటాయింపు, ల్యాండ్ పూలింగ్‌లో వాటా, పరిహారం, స్టాంప్ డ్యూటీ తదితర అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని బాధితులకు స్పష్టత కల్పించాలని కోరారు.

1400 ఇవ్వాలని కోరారు

ప్రతాప సింగారం వద్ద 1750 ఇస్తున్నారు అని తెలిపారు 60:40 ప్రకారం ఇవ్వాలని కోరడం జరిగింది.ముసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, భూ యజమానుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, న్యాయబద్ధంగా మరియు పారదర్శకంగా ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సల్ల వీరారెడ్డి, పంగా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

జిల్లా కన్వీనర్ వై వీరాంజనేయులు



నడిగూడెం, అక్టోబర్07. మీడియా టుడే ;

అక్టోబర్ 10 ,11 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ఆరవ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఈ మహాసభలకు జనవిజ్ఞాన వేదిక ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు హాజరవు తున్నారని గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించు కోనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక (జీుఱు ఎఱస్త్రఱుఱు ఎవనఱఎఱు – జీఎఎ) అనేది ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు మూఢనమ్మకాలను అరికట్టడానికి కృషి చేస్తున్న ఒక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థ.ఈ సంస్థ నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు:విద్యా మరియు విద్యార్థుల కార్యక్రమాలు చెకుముకి సైన్స్ సంబరాలు: పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్స్ క్విజ్ పోటీలు మరియు ప్రదర్శనలు నిర్వహిస్తారు. చెకుముకి సైన్స్ మాసపత్రిక: పిల్లలలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు ఉద్దేశించిన ప్రముఖ సైన్స్ పత్రికను ప్రచురిస్తుంది. సైన్స్ ప్రయోగాల పోటీలు: ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మార్గాల్లో విద్యార్థులకు సైన్స్ మోడల్స్ , ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తుంది. మూఢనమ్మకాల నిర్మూలన , అవగాహన చేతబడులు, బాబాల మోసాల బట్టబయలు: మంత్రాలు, తంత్రాలు, బాబాల పాచికలు , అద్భుతాల వెనుక ఉన్న విజ్ఞానాన్ని (మేజిక్ వెనుక సైన్స్) ప్రజలకు ప్రదర్శించి మూఢనమ్మకాలను అరికడుతుంది. ఖగోళ విజ్ఞాన ప్రచారం: గ్రహణాలు, తోకచుక్కలు వంటి ఖగోళ వింతలపై ఉన్న అపోహలను తొలగించి, టెలిస్కోప్‌ల ద్వారా ప్రజలకు వాటిని వీక్షించే అవకాశం కల్పిస్తుందనీ. సామాజిక , ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు సాంస్కృతిక కళాయాత్రలు: నాటకాలు, వీధి నాటకాలు, పాటలు మరియు కళారూపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, అక్షరాస్యత మరియు సామాజిక అంశాలపై ప్రచారం చేస్తుందనీ. ప్రజా ఆరోగ్యం ఉ పర్యావరణం: ఉచిత వైద్య శిబిరాలు, మూలికా వైద్యంపై అవగాహన, మరియు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై సదస్సులు నిర్వహిస్తుంది. అక్షరాస్యత , సారా వ్యతిరేక ఉద్యమాలు: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత పెంపు మరియు సారా వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది.. సెమినార్లు , ప్రచురణలు వర్తమాన సామాజిక, సైన్స్, వ్యవసాయ మరియు ఆర్థిక అంశాలపై నిపుణులతో సెమినార్లు, వెబ్‌నార్లు నిర్వహిస్తుందనీ. సామాన్యులకు సైన్స్ సులభంగా అర్థమయ్యేలా పుస్తకాలు మరియు కరపత్రాలను ప్రచురిస్తుందనీ వీరాంజనేయులు తెలిపారు

బతుకమ్మ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి,అక్టోబర్ 07, (మీడియా టుడే ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం ఐడీఎల్ చెరువును పరిశీలించారు. వేడుకలకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలంకరణ, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సున్నం చెరువు, కాముని చెరువు, ఐడీఎల్ చెరువు, బోయిన్ చెరువు, బోయినపల్లి తదితర ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆసందంగా, ఘనంగా జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబూరావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, మాధవరం రంగారావు, తులసిరావు, ఆనందరావు, నాగరాజు, ఆరోగ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్ర



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు

(అక్టోబర్ 07)

గద్వాల పట్టణంలోని స్వర్ణకారుల ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో వర్చువల్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ జాతిని ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా ఇన్చార్జ్ బాపు రెడ్డి, సేవా సంకల్ప్ జిల్లా కన్వీనర్ రవి ఎక్కోబే, బిజెపి సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు కార్యకర్తలు వీక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సెక్రెటరీ శా రెడ్డి మాట్లాడుతూ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ ప్రారంభించి, ఆ తర్వాత దేశ ప్రధానమంత్రిగా కొనసాగుతూ నేటితో సరిగ్గా 25 సంవత్సరాల పాటు ప్రజల చేత ఎన్నికై నిరంతరం ప్రజాసేవను పూర్తి చేసుకున్న ఘనత మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ది అని అన్నారు.తన జీవితాన్ని సంపూర్ణంగా దేశ సేవకే అంకితం చేసిన ఆయన నాయకత్వం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం.అని కొనియాడారు.భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా,ఒక వికసిత్ భారత్‌గా, ఉన్నత భారత్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో ప్రతి ఒక్క పౌరుడూ భాగస్వామి కావాలని ప్రధాని మోదీ ఈ రోజు తన సందేశంలో పిలుపునిచ్చారని అన్నారు.2014కు ముందు దేశంలో నెలకొన్న పరిస్థితులు ఏమిటి, 2014 తర్వాత దేశం అభివృద్ధి పథంలో ఏ విధంగా దూసుకుపోయిందో నేడు ప్రధాని దేశ ప్రజలకు గుర్తుచేశారు.అనంతరం.జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పదాధికారులు జిల్లా నాయకులు మండల నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు అందరూ స్వర్ణ కారుల ఫంక్షన్ హాల్ నుండి సేవా జ్యోతి యాత్ర ప్రారంభించి గాంధీ చౌక్ నుండి వైయస్సార్ చౌక్ మీదుగా మార్కెట్ రోడ్డు వరకు సేవా జ్యోతి తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు మాట్లాడుతూ..2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే మహత్తర లక్ష్యంలో భాగంగా 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' సాధన కోసం ప్రజలందరితో 'మేం చేసి తీరుతాం' (ఔప ఔఱశ్రీశ్రీ ణశీ ఔ) అనే ఉమ్మడి ప్రతిజ్ఞను చేయించారు. భారతీయులుగా మనమంతా కష్టపడి పనిచేసి, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పం తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25సంవత్సరాల నిరంతర దేశ సేవలకు గుర్తింపుగా ఆ ప్రాంతాన్ని సేవా జ్యోతి చౌరస్తా గా డికె. స్నిగ్ధ రెడ్డి నామకరణం" చేశారు..దేశవ్యాప్తంగానే కాకుండా, తెలంగాణలోని ప్రతీ జిల్లాలోనూ బీజేపీ శ్రేణులు, వేలాది మంది ప్రజల భాగస్వామ్యంతో ఈ సేవా జ్యోతి యాత్రలు, వికసిత్ భారత్ సంకల్ప సభలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అక్కల రమదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కృష్ణవేణి, బండల పద్మావతి,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి, అల్లంపూర్ పోటి చేసిన అభ్యర్థి రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా సమత మధు గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, ఓబీసీ మోర్చ దేవా దాస్, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీను, శాలన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

అగ్నిప్రమాదంలో గాయపడిన చిన్నారులకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ములుగు జిల్లా అక్టోబర్07(మీడియా టుడే)



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్, నాగలక్ష్మి దంపతుల చిన్నారులు నిహస్వి (5), నిహంత్ (2) ఇటీవల ప్రమాదవశాత్తు చెత్తకుప్పల మంటలు తాకడంతో తీవ్రంగా గాయపడ్డారు.ఈ విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ఆయన సోదరుడు కాకులమర్రి ప్రదీప్ రావు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ వంతుగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందేలా సహకరిస్తామని, బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రదీప్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కావిరి చిన్నికృష్ణతో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈఆర్సీ (ERC) ద్వారా ట్రూ యాప్ పెట్టి సుమారు 5,400 కోట్ల రూపాయల

విద్యుత్ భారాన్ని బలవంతంగా ప్రజల నుంచి వసూలు చేసేందుకు ప్రభుత్వం కుట్ర

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, అక్టోబర్ 07 (మీడియా టుడే)–:

అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలపై అదనపు భారం పెడితే రేపటి భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు అని చెప్తూనే దుభారా ఖర్చులతో హెలికాప్టర్లలో గాల్లో చెక్కర్లు కొడుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తూ విందులు, విహార యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు సమాధానం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్భాటాలు , అవినీతి అబద్దాలతో అవగాహన రాహిత్యంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, ప్రస్తుత కరువు కాలంలో సాగునీరు, కరెంటు, సరైన యూరియా, రైతుబంధు లేక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కన్వర్టర్లు, జనరేటర్లు లేకుండా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తే, నేడు రైతులు తమ పంటను కాపాడుకోవడానికి రోజుకు వేల రూపాయలు ఖర్చు చేసి డీజిల్ పోసుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. పెట్టుబడి కోసం అప్పులు చేసి, పంటలు ఎండిపోయి రైతు నడిరోడ్డు మీద విలపిస్తుంటే ఈఆర్సీ (ఱ=జ) ద్వారా సుమారు 5,400 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని బలవంతంగా ప్రజల నుంచి వసూలు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన ఆరోపించారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితం అని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లు కట్టించుకుంటూ సామాన్యులను మోసం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బంది పెడితే గతంలో బషీర్ బాగ్ వద్ద జరిగిన పోరాటాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పెంచిన బిల్లులను వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని ఆయన తెలియచేసారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని, కనీసం సచివాలయంలో పనిచేసే ఉద్యోగులకు మంచినీళ్ల బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించలేకపోయిందని విమర్శించారు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మంచినీళ్ల సరఫరాను నిలిపివేశారని తెలిపారు. కాంట్రాక్టర్లు తమ బిల్లుల కోసం సచివాలయంలో ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని, 20 శాతం కమీషన్ ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న దళిత, బహుజన విద్యార్థులకు కనీస పౌష్టికాహారం అందడం లేదని, దీంతో వారు ఆసుపత్రుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడానికి, విద్యార్థులకు ఏమాత్రం సరిపోని సైజుల్లో బూట్లు, యూనిఫామ్స్ అంటగడుతున్నారని మండిపడ్డారు. కోదాడ ప్రభుత్వ పాఠశాల్లో 600 మంది పిల్లలకు కనీసం వంటగది కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. కల్యాణలక్ష్మి, పెన్షన్లు వంటి పథకాలను ప్రభుత్వం అటకెక్కించిందని ఆరోపించారు. ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలు, అబద్దాలు, అవినీతితోనే పాలన సాగిస్తోందని విమర్శించారు. కావున హిట్లర్ తరహాలో పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

మంత్రిపొంగులేటి మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

అందజేసినబోదులబండ గ్రామపంచాయతీసర్పంచ్ కట్టే కోలనాగార్జున

నేలకొండపల్లి అక్టోబర్ 7 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల పరిధిలోనిబోదుల బండ గ్రామం లో. ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలకు తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బుధవారం బోదులబండ గ్రామపంచాయతీసర్పంచ్ కట్టేకోల నాగార్జున అందజేశారు.ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ పరంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటంతో పాటు పాలేరు నియోజకవర్గంలో పేద వర్గాలకు చెందిన వారు ఎవరైనా మరణిస్తే వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నారని నాగార్జున చెప్పారు. మరణించిన వారి చిత్రపటానికి నాగార్జునపూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మీసా నాగేశ్వరరావు. బోదుల బండ సొసైటీ చైర్మన్ ఆనంతు కాశయ్య.యూత్ నాయకుడు త్రినాద్.తదితరులుపాల్గొన్నారు.

వికసిత్ భారత్ సేవా సంకల్ప సభ, జ్యోతి యాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి)



ప్రధాని నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణ లక్ష్యంతో జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన లి"వికసిత్ భారత్ సేవా సంకల్ప సభ, జ్యోతి యాత్ర"లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.శోభా గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ దేశానికి స్ఫూర్తిదాయకమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సంకల్పం సాకారం అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు ప్రత్యేక భిక్షా ఏర్పాటు

బుట్ట రాంబాబు నాయుడు, నూతి రాంబాబు నాయుడు

బిఎస్ఎన్ రాజుగారు ఆధ్వర్యంలో

కూకట్‌పల్లి, అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి)



మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న భోజనంలో ఇబ్బందులు కలగకుండా ధర్మశాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు బుట్ట రాంబాబు నాయుడు, నూతి రాంబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కేపీహెచ్‌బీ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రారంభించారు.అయ్యప్ప స్వాములకు సేవ చేయడం పవిత్రమైన కార్యక్రమమని, ఈ సేవను నిరంతరం కొనసాగించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మల్లంపల్లి అభివృద్ధికి నిధుల వరద

సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు చొరవతో సర్వాంగ సుందరంగా గ్రామం!

సీసీ రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ మరియు మౌలిక వసతులకు రూ. కోట్ల నిధుల కేటాయింపు!

రాత్రి వేళల్లో విద్యార్థుల ట్యూషన్ల కోసం ప్రత్యేకంగా షెడ్ కేటాయింపు!

దేవాదుల పైప్‌లైన్ పనులకు కట్టుబడి వ్యవసాయ రంగాన్ని సుభిక్షం చేసేందుకు సర్పంచ్ కృషి!

మంత్రి సీతక్కప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పథంలో మల్లంపల్లి పయనం!

జేడి మల్లంపల్లి, అక్టోబర్ 07,(మీడియా టుడే)



మల్లంపల్లి మండల కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. స్థానిక సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు ప్రత్యేక శ్రద్ధ మరియు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో గ్రామానికి నిధుల వరద పారుతోంది. గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రహదారులు, తాగునీరు, చెరువుల అభివృద్ధి, విద్యుత్ వసతులు, ఇందిరమ్మ ఇళ్లు మరియు పారిశుధ్య నిర్వహణకు భారీగా నిధులు మంజూరయ్యాయి.

సిసి రోడ్లు, ఎంపీడీవో భవన నిర్మాణం

గ్రామంలో వర్షాకాలంలో ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు వీధుల వారీగా సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 1.70 కోట్లు కేటాయించారు. నూతన మండల కేంద్రమైన మల్లంపల్లిలో ఎంపీడీవో భవన నిర్మాణానికి రూ. 1.70 కోట్లు, మహిళా సమాఖ్య భవనానికి రూ. 30 లక్షలు, మహిళల అభివృద్ధికి రెండు పార్క్ పౌండ్ల నిర్మాణానికి రూ. 3.60 లక్షల నిధులు మంజూరయ్యాయి.

తాగునీరు, బోర్లు మరియు విద్యుత్ వసతులు

తాగునీటి సమస్య పరిష్కారానికి గాను రూ. 7 లక్షలు, చేతిపంపుల మరమ్మతులకు రూ. 2 లక్షలు, బోరు బావుల మరమ్మతులకు రూ. 4 లక్షలు కేటాయించారు. హుస్సేన్‌నగర్, మంచిన్నపల్లి, బీరన్న ఆలయం, శ్మశానవాటిక, వడ్డెర సంఘం ప్రాంతాల్లో నూతన బోర్లు వేసేందుకు రూ. 10 లక్షల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే మోటార్లు, నీటి సరఫరా అనుబంధ పనులకు మరో రూ. 30 లక్షలు, అదనపు పనులకు రూ. 5 లక్షలు మంజూరు చేశారు.

విద్యార్థుల చదువులకు మద్దతు ద దేవాదుల పైప్‌లైన్‌కు కట్టుబడి

గామంలోని పేద విద్యార్థులు రాత్రి వేళల్లో చదువుకోవడానికి, ట్యూషన్లు నిర్వహించుకోవడానికి ఇబ్బంది పడకుండా ప్రత్యేకంగా షెడ్‌ను అందుబాటులోకి తెచ్చి విద్యకు సర్పంచ్ శ్యామ్ రావు పెద్దపీట వేశారు. మరోవైపు దేవాదుల పైప్‌లైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించి, గ్రామానికి మరియు చుట్టుపక్కల వ్యవసాయ భూములకు సాగునీరు అందించేందుకు పూర్తి కట్టుబడి పనిచేస్తున్నారు. దేవాదుల జలాలతో రైతుల పొలాలను సుభిక్షం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.


చెరువుల అభివృద్ధి ద వ్యవసాయ ప్రోత్సాహం

గ్రామంలోని చెరువు అభివృద్ధికి రూ. 11.50 లక్షల నిధులతో పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. చెరువులో పూడిక తీత మరియు నీటి నిల్వ సామర్థ్యం పెంచడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ భూములకు నీటి లభ్యత పెరుగుతుంది. అలాగే వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు రూ. 1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.

పారిశుధ్యం మరియు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పటిష్టం చేస్తూ, పారిశుధ్య సిబ్బందికి డ్రెస్సులు, రక్షణ సామగ్రి, ట్రాక్టర్లు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు సమకూరుస్తూ గ్రామస్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మల్లంపల్లిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు పిలుపునిచ్చారు.

పీఎంకిసాన్.సంగోష్టి.సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



నేలకొండపల్లి అక్టోబర్ 7 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి గ్రామంలో బుధవారం, ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపిల్) ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సంగోష్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఈ. రాజేశ్ హాజరయ్యారు.ఎం. రాధా, వ్యవసాయ అధికారి, నేలకొండపల్లి, ఐపీఎల్ స్టేట్ హెడ్ సాగర్ ప్రకాశ్ ఖోట్, ఐపీఎల్ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ మురళీధరన్, ఐపీఎల్ ఖమ్మం సేల్స్ ఆఫీసర్ శైలేంద్ర, నితిన్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,రైతులు ఎరువులను సరైన మోతాదులో, సరైన సమయంలో, సరైన పద్ధతిలో వినియోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని పంట దిగుబడిని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. వేప పూత యూరియా, నానో ఎరువులు, పీడీఎం (పిడిఎమ్), సేంద్రియ ఎరువులను పంట అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా వినియోగించాలని సూచించారు.

శాస్త్రీయ దృక్పథమే మానవాళి మనగడకు దిక్సూచి

జెవివి రాష్ట్ర నాయకులు శ్రీనాథ్



వరంగల్, అక్టోబర్ 7, మీడియా టుడే:

శాస్త్రీయ దృక్పథమే మానవాళి మనుగడకు దిక్సూచి అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీనాథ్ అన్నారు. జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా అరవ మహాసభలు నర్సంపేట పట్టణంలోని సదాశివ హాల్లో బుధవారం జరిగాయి. ఈ మహాసభల కి జే వి వి జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించగా మహాసభలకు రాష్ట్ర పరిశీలకులుగా నాయకులు శ్రీనాథ్ విచ్చేసి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తున్నదని, సైన్స్ సాధించిన ఫలితాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నటువంటి వివిధ శాస్త్రీయ పరిశోధనలను ప్రజల చెంతకు తీసుకొని వెళ్లి ప్రజలలో శాస్త్రీయంగా ఆలోచించే విధంగా శాస్త్రీయ దృక్పథాన్ని ఏర్పరచుకొని నిత్య జీవితాన్ని సౌకర్యవంతంగా చేసుకోవడానికి జనవిజ్ఞాన వేదిక వివిధ చైతన్య కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్యంగా బాలబాలికలలో చిన్ననాటి నుండే శాస్త్రీయ అవగాహన పెంపొందించడం కోసం మూఢనమ్మకాలకి దూరంగా ఉండటం కోసం అవసరమైన కనీస పరిజ్ఞానాన్ని అందించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో చెకుముకి సంబరాలని నిర్వహిస్తూ లక్షలాది విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిని అందిస్తూ దేశంలోనే ప్రముఖ సైన్స్ ప్రచార ఎన్జీవో గా పేరు తెచ్చుకున్నదని, రాష్ట్రపతి అవార్డును అందుకున్న మేటి సంస్థలో యువత, మేధావి వర్గం సమాజంలోని ప్రతి ఒక్కరూ జన విజ్ఞాన వేదికలో చేరి జన విజ్ఞాన వేదికను బలోపేతం చేయాలని, నేటి అవసరాలకు నేటి సమాజానికి జేవీవీ సేవలు అత్యవసరమని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆరవ రాష్ట్ర మహాసభలు నర్సంపేటలో సదాశివుని హాల్లో జరగడం నూతన కమిటీని ఎన్నుకొని, ఈ నెల 10 11 వ తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభలకు ఎక్కువ మంది ప్రతినిధులు విచ్చేసి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ వి ఎం జయుడు, డాక్టర్ శంకర్, ప్రముఖ ఉపాధ్యాయులు రామకృష్ణ, జెవివి మహిళా నాయకురాలు మాధవి, డాక్టర్ పెండెం భాస్కర్. కిష్టయ్య. కుమార్ రెడ్డి సురేష్ చాగంటి యాకయ్య లు తోపాటు ప్రతినిధుల్లో పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి.ఎం.జయుడు, ఐ. రామకృష్ణ, జిల్లా అధ్యక్షులుగా గూగులోత్ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా పాక శ్రీనివాస్, కోశాధికారి బూరుగు నవీన్,ఉపాధ్యక్షులుగా వి. మాధవి, వి.శ్యామ్, పాల కుమారస్వామి, కార్యదర్శులుగా సమ్మెట సురేష్, పెరుమాండ్ల కుమార్ రెడ్డి, ఆర్. సంతోష్ కుమార్,సబ్ కమిటీల కన్వీనర్స్ గా ఆరోగ్య విభాగం- డాక్టర్ బి.శంకర్, సాంస్కృతిక విభాగం- చాగంటి యాకయ్య, సమతా విభాగం- వి మాధవి, పర్యావరణ విభాగం- మోతే ఇంద్రసేనారెడ్డి రిటైర్డ్ ,శాస్త్ర ప్రచారం- డాక్టర్ పెండెం భాస్కర్, చెకుముకి కన్వీనర్- ఎండి రాయబోస్, సోషల్ మీడియా విభాగం ఎల్.కిష్టయ్, కే. నీలాద్రి, విద్యా విభాగం-వి. మాధవరెడ్డి లను ఎన్నుకున్నారు.

రాహుల్,ప్రియాంకసహాఇండియాకూటమిఎంపీల అరెస్టు అప్రజాస్వామికం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రీ పోతుల అంజని

నేలకొండపల్లిఅక్టోబర్ 7 మీడియా టుడే ప్రతినిధి



ఓటరు జాబితాల సవరణ పేరుతో దేశంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసే పరిస్థితులు నెలకొంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రీ పోతుల అంజినిఅన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ తో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆయన తీవ్రంగాఖండించారు.బుధవారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితోమాట్లాడుతూ."ఓటు అనేది కేవలం ఒక గుర్తు కాదు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం. ఆ ఓటు హక్కుకు సంబంధించిన అనుమానాలు, సందేహాలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రశ్నించిన నాయకులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదని. అంజని పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం ఉండాల్సిన అవసరం ఉందని, ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన చెప్పారు.ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పాలని అంజిని డిమాండ్ చేశారు. "దేశ ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం ఒక కాపలాదారు. కానీ అదే వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తే పరిస్థితి రావడం ఆందోళనకరమన్నా రు . సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీజేపీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారనీ ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆయన ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ సిఈసి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోరాటం చేయడం లేదని అంజని పేర్కొన్నారు . ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, ఆ హక్కును అణచివేసేందుకు అరెస్టులు, నిర్బంధాలను ఉపయోగించడం సరైన విధానం కాదని."రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయలేరని. దేశ ప్రజల గొంతుకను కూడా అణచివేయ లేరని అంజని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరని.ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. "దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు బలంగా ఉండాలి. ఓటు హక్కు బలంగా ఉండాలంటే ఓటరు జాబితాలు పారదర్శకంగా ఉండాలని అంజనీ చెప్పారు . ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండాలి. ఈ మూడు అంశాల్లో ఎక్కడైనా అనుమానం తలెత్తితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుందని. అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ చివరి వరకుపోరాడుతుందని .ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతుందని అంజని స్పష్టం చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు - ఇసుక లారీలు రోడ్లపై నిలిపితే కఠిన చర్యల

అక్రమ రవాణాకు సహకరించే వారిపైనా కేసులు - ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే వాహనాలు సీజ్ చేయాలి

అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదు : కలెక్టర్ అంకిత్

అక్టోబర్ 7 వినోద్ మీడియా టుడే

కొత్తగూడెం: జిల్లాలో ఇసుక రవాణా పేరుతో నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా, అనధికారికంగా ఇసుక నిల్వలు, రోడ్లపై లారీల నిలుపుదల, అనుమతులు లేకుండా ఇసుక తరలింపు వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇసుక రవాణా వాహనాల కారణంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ స్తంభించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్లపై లారీలను ఇష్టారాజ్యంగా నిలిపి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్ణయించిన హోల్డింగ్, పార్కింగ్ ప్రాంతాలను తప్పనిసరిగా వినియోగించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు

అక్రమ ఇసుకకు చెక్ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాలి

ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లాలోకి అక్రమంగా ఇసుక తరలించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని ఎస్పీ రోహిత్ రాజు అధికారులకు స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచి, అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.అనుమతులు లేకుండా ఇసుక తరలించే లారీలు, ట్రాక్టర్లు, జేసీబీలను గుర్తించి సీజ్ చేయడంతో పాటు, వాటి యజమానులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించే వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చర్యలు మణుగూరు, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు ప్రాంతాల్లో ఇసుక వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో లారీలు రోడ్లపైకి రాకుండా వాహనాల ఎంట్రీ, ఎగ్జిట్‌లను నియంత్రించాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చోట ట్రాఫిక్ మార్షల్స్‌ను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలకు మార్గం పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే ఉపేక్షించం

అక్రమ ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే ప్రయత్నాలను అడ్డుకోవాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఇసుక రవాణా అనుమతులు, వాహనాల వివరాలు, రవాణా మార్గాలు, లోడింగ్ ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.సీజ్ చేసిన ఇసుకను అక్కడే వదిలేయకుండా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని, అక్రమ రవాణా కేసుల్లో చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.



అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

ఇసుక రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమ రవాణా నిరోధంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. తమ పరిధిలో అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోని విధంగా అధికారులు వ్యవహరించకూడదని, నిరంతరం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇసుక రవాణా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ రవాణా, నిబంధనలు ఉల్లంఘించే వాహనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

ఓట్, సీట్ చోరీ పేటెంట్స్ కాంగ్రెస్ వే

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 07 :

ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని చెప్పారు. 1946లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటీష్ పాలకులు కాంగ్రెస్ కోరిన సమయంలో దేశంలోని ప్రదేశ కాంగ్రెస్ కమిటీలన్నీ తొలి ప్రధాని అభ్యర్థిగా పటేల్ పేరు ప్రతిపాదిస్తూ ఓట్లేస్తే ఒక్క పీసీసీ మద్దతు కూడా నెహ్రూను ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదన్నారు. ఆయనకు కుటంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోదీ అని అభివర్ణించారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుండి హౌజింగ్ బోర్డు కాలనీ పదవ చౌరస్తా వరకు 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, బీజేపీ జాతీ అధ్యక్షుడు నితిన్ నబిన్ వర్చువల్ గా ప్రసగించి కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమం అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.శం కోసం, ప్రజల కోసం 25 ఏళ్ల ప్రజా సేవను గుర్తుగా సేవా జ్యోతి నిర్వహించాం. మోదీ దేశానికి చిరకాలం సేవలందించాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. ప్రతి పేదింట్లో వెలుగులు నింపడం ద్వారా దేశాభివృద్ధి సాధించేలా మోదీ శ్రమిస్తున్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ నిర్విరామంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ మాటలు విని మోసపోయిన యువకులకు నా విజ్ఞప్తి.మోదీ రాజకీయ నేపథ్యం, చరిత్ర, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోండి. మోదీ లేని భారత్ ను ఊహించలేం. స్వార్థం వీడి దేశం కోసం ఆలోచించండి. 2014కు ముందు నేడు భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శ చేసుకోండి.మోదీకి సొంత కుటుంబం లేదు దేశ ప్రజలే ఆయన కుటుంబం. ఆయనకు డబ్బులు, బినామీ ప్రాపర్టీలు అవసరమే లేదు. దేశ సేవే ఆయన లక్ష్యం. ప్రధాని పదవి నుండి దిగిపోయినా జబ్బకు సంచి వేసుకుని ప్రజాసేవలో తరించే మహనీయుడు మోదీ. మోదీకి ఆయురారోగ్యాలు అందించాలని సేవా జ్యోతి నిర్వహించామని చెప్పారు.



హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్బి అధికారులతో సమీక్ష సమావేశం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబరు 7:
మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో హెచ్ ఎన్ డబ్ల్యు ఎస్ ఎస్ బి జీఎం కృష్ణ , శేరిలింగంపల్లి నియోజకవర్గ డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పెండింగ్ లో ఉన్న మంచినీటి పైప్ లైన్ పనులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అవసరమైన ప్రాంతాలలో బూస్టర్లను ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులు మరియు చేపట్టవలసిన పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం, తక్కువ ప్రెజర్ తో నీరు రావడం వంటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, గోపి నగర్, నెహ్రూనగర్, తారానగర్ మరియు పలు ప్రాంతాల్లో యూజీడీ మరియు మంచినీటి కొత్త లైన్ వేయాలని, పెండింగ్ మ్యాన్ హోల్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి మరియు తదితర ముఖ్య నాయకులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర రైతాంగం సాగునీటికి విద్యుత్‌కు ఇబ్బందులు ఎదుర్కొంటుంది

ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఈనాడు జండా మోయలేదు.. జైలుకు వెళ్లలేదు.

అమరవీరుల కాలనీ హైదరాబాదులో ఏర్పాటు చేయాలి..

కెసిఆర్ కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం అని కేటీఆర్ ప్రకటించిన రేవంత్ ముందుకు రావడం లేదు...

ఎన్నికల్లో ప్రకటించిన పెన్షన్లు ఇచ్చిన ప్రజలకు కొంత ఉపశమనం..

"పోలీస్ అధికార యంత్రాంగం పూర్తిగా ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తుంది.

క్రాప్ట్ హాలిడే ప్రకటించి ఎకరానికి 20000 ఇవ్వాలి..



జగిత్యాల మీడియా టుడే -అక్టోబర్ 7
జగిత్యాల పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావా వసంత విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర రైతాంగం సాగు నీరు, విద్యుత్ కొరతల వలన వ్యవసాయం చేయడం కష్టంగా మారింది... విద్యుత్ కొరత వలనట్రాన్స్ఫార్మర్ లు అధిక లోడ్, బ్రేక్ డౌన్ లకు గురవుతూ మోటార్లు కాలిపోతున్నాయి.. ఎక్కడ చూసినా.ాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ...స్థానిక ప్రజాప్రతినిధులు సోయ్ లేకుండా ఉన్నారుఎస్ ఆర్ ఎస్ పి దిగువన ఉన్న ఆయకట్ట కు నీరు అందించకపోతే క్రాప్ట్ హాలిడే ప్రకటించి ఎకరానికి 20,000 అందించాలి...కన్నెపెల్లి పంపు హౌస్ నుండి నీటిని ఎస్ ఆర్ ఎస్ పి కి ఎత్తిపోసి రైతాంగాన్ని ఆదుకోవాలి. .ప్రాణహిత నది నుండి నీరు వినియోగించవచ్చు, దేవాదుల ఎత్తిపోతల నుండి కూడా నీటి నీ ఎత్తి పోయవచ్చు...కానీ కెసిఆర్ కు పేరు వస్తుందని రేవంత్ అడ్డుకుంటున్నాడు .2014కు ముందు7700మెగావాట్ల విద్యుతు ఉత్పత్తి ఉంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కెసిఆర్ ముందుచూపుతో వ్యవహరించడం వలన 19,000 పై చిలుకు విద్యుత్ ఉత్పత్తి ప్రస్తుత జరుగుతుంది...ఆది కేసీఆర్ ఘనత..రాష్ట్రంలో అన్ని రంగాలను కేసీఆర్ అభివృద్ధి వైపు తీసుకెళ్లి వడ్డించిన విస్తరిణి ఇస్తే రేవంత్ అస్తవ్యస్తంగా దాన్ని మార్చాడు 10 పంపు సెట్ లు దేవాదుల లో ఉంటే కేవలం ఐదు మాత్రమే మాత్రమే ఉపయోగిస్తున్నారు...రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6, లక్షల సాగు విస్తరణత తగ్గింది..రేవంత్రెడ్డి అన్నిటిని లో చంద్ర బాబు నాయుడు నీ ఆదర్శంగా తీసుకుంటాను అంటాడు..కానీ చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు..ఎల్ నీ ఓ ప్రభావం వల్ల జరిగిన నష్టం పై ప్రభుత్వం దాటవేత ధోరణి..కెసిఆర్ ఆస్తి లకు సంబంధించి ప్రతి దానికి లెక్కలు ఉన్నాయి...ఆయన ఎన్నికల అఫ్డవేట్ లో పేర్కొన్న దానికి జవాబు దారి....కేటీఆర్ తన హోటల్ లో పెట్టుబడి ల పై 2009 అఫ్డవేట్ లో పేర్కొన్నారు...ఎర్రవెల్లి ఫామ్ హౌస్ విషయంలో కూడా రేవంత్ ఇలాగే మాట్లాడు తున్నాడు..హైదరాబాద్ లో అమరవీరుల కోసం కాలనీ ఏర్పాటు చేయు...ఎర్రవల్లి లో ఇండ్లు కట్టిస్తే ఉపాధి కోసం అమరవీరుల కుటుంబలు ఎక్కడికి పోవాలి...ఎర్రవెల్లి లో ఇండ్లు ఇస్తా అని బట్ట కాల్చి మీద వేయాలని చూస్తున్నాడు.. రేవంత్...రేవంత్ రెడ్డి ఉద్యమం లో జెండమోసినవాడు కాదు.... జైలు కు పోయినాడు కాదుచంద్రబాబు సంక లో వున్నాడు..ప్రజాజీవితం లో ఉన్నవారి పై చర్చించాలి కె టి ఆర్ సిట్టింగ్ జడ్జి తో ఆస్తుల పై విచారణకు సిద్ధం అంటే రేవంత్ ఎందుకు స్పందించడం లేదు...రేవంత్ రెడ్డి కుటుంబం ఏ విధంగా ఆస్తులు సమకూర్చుకుందో ఆధారాలతో సహా బయటపెట్టిన మన్నె క్రిషింక్ పై కేసు దాఖలు చేయాలని చూస్తే కోర్టు చివాట్లు పెట్టింది.. రిమాండ్ ను తిరస్కరించింది.. వీటిపై రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదు..కెసిఆర్, కేటీఆర్ ల ప్రజా జీవితం తెల్ల కాగితం లఉంది..రేవంత్ రాష్ట్రానికి పట్టుకున్న శని.ఎన్నికలో ప్రకటించిన పెన్షన్ లు ప్రకటించిన ప్రజలకు కొంత ఉపశనం..పోలీస్ అధిక్రయంత్రఘం అధికారపార్టీ కి అనుకూలంగా వ్యవహరిస్తుంది....జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతల వ్యవస్థ పూర్తి గా విఫలం అయింది..బీర్పూర్ - నరసింహులపల్లి ప్రభుత్వ భూవివాదంలో కబ్జాదారునికి వివాదం ప్రభుత్వస్తలం ఆక్రమణకు గురి అయింది అని కలెక్టర్ ఉత్తర్వుల ఇచిన్న కూడా అడ్డుకున్నవారి పై 307 ప్రకారం కేసు నమోదు చేశారు..దాడి చేసిన నిందితుడు పారిపోతున్న పోలీసులు పట్టించుకపోతే ఇది వారి వైఫల్యం కదా...?ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన బి ఆర్ ఎస్ ను అడ్డుకోవడం సాధ్యం కాదు..ఎవరి ప్రభుత్వం శాశ్వతం కాదు.. వారి దినాలు దగ్గరపడ్డాయి...పోలీస్ శాఖ పై ప్రభుత్వం కు చిత్త శుద్ధి ఉంటే పోలీస్ క్వార్టర్ లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి...ఏం ఎల్ ఎ అబివృద్ధి కోసం పార్టీ మారిన అంటాడు...పోలీస్ ఆయనకు అనుకూలంగా, తొత్తు గా ఉన్నాకూడా పెట్రోల్ బంక్ ఏర్పాటు కు ఎందుకు సహకరించడం లేదు...అని అన్నారు..ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శీలం ప్రవీణ్, కళ్ళపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, అలా ఆనందరావు, రమేష్ రావు, తదితరులు పాల్గొన్నారు..

వీరాపురం ఇసుక ర్యాంపుతో టీ. కొత్తగూడెం విలవిల

-పంచాయతీకి ఆర్థిక నష్టం.. గ్రామానికి దుమ్ము, ధ్వంసమైన రోడ్లు

-బోర్లు పనిచేయక.. వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు

-సర్పంచ్ కనితి సుమలత, ఉప సర్పంచ్ రాయల నరసమ్మ ఆవేదన

పినపాక అక్టోంబర్ 07(మీడియా టుడే)
:వీరాపురం ఇసుక ర్యాంపు కారణంగా టీ. కొత్తగూడెం గ్రామపంచాయతీ తీవ్రంగా నష్టపోతోందని సర్పంచ్ కనితి సుమలత, ఉప సర్పంచ్ రాయల నరసమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంపు కార్యకలాపాల ప్రభావంతో గ్రామంలో దుమ్ము పెరిగిపోవడంతో వ్యవసాయానికి ఇబ్బందులు ఎదురవుత ున్నాయని తెలిపారు. భారీ వాహనాల రాకపోకలతో గ్రామంలోని రహదారులు దెబ్బతింటున్నాయని, తరచూ మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు.ఇసుక ర్యాంపు ప్రభావంతో గ్రామంలోని బోర్లు సరిగా పనిచేయడం లేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకవైపు గ్రామపంచాయతీ ఆర్థికంగా నష్టపోతుండగా, మరోవైపు దుమ్ము, రోడ్ల ధ్వంసం, బోర్ల సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్, ఉప సర్పంచ్ పేర్కొన్నారు. వీరాపురం ర్యాంపు వల్ల గ్రామానికి కలుగుతున్న నష్టాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

టీ కొత్తగూడెం గ్రామస్తులకు పట్టాలు కట్టే అవకాశం కల్పించాలి

-సర్పంచ్ కనితి సుమలత డిమాండ్

వీరాపురం ర్యాంపు కారణంగా టీ. కొత్తగూడెం గ్రామపంచాయతీకి, గ్రామస్తులకు కలుగుతున్న ఇబ్బందులకు నష్టపరిహారంగా మూడు రోజుల పాటు టీ. కొత్తగూడెం గ్రామస్తులకు లారీలపై పట్టాలు కట్టే అవకాశం కల్పించాలని గ్రామ సర్పంచ్ కనితి సుమలత డిమాండ్ చేశారు. గతంలో లాగా ఉమ్మడిగా పట్టాలు కట్టామని ఇప్పుడు కూడా అలానే అవకాశం కల్పించాలని కోరారు. ర్యాంపు కార్యకలాపాల కారణంగా గ్రామంలో దుమ్ము, రోడ్ల ధ్వంసం, బోర్ల సమస్యలు, వ్యవసాయానికి ఇబ్బందులు వంటి సమస్యలు



ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు. వీటితో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ర్యాంపు నిర్వాహకులు, సంబంధిత అధికారులు గ్రామ ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.గ్రామానికి నష్టపరిహారం అందించే చర్యల్లో భాగంగా మూడు రోజుల పాటు టీ. కొత్తగూడెం గ్రామస్తులకు లారీలపై పట్టాలు కట్టే అవకాశం కల్పించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు, ర్యాంపు నిర్వాహకులు సానుకూలంగా స్పందించి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

చారిత్రక అన్వేషణలో స్త్రీవాదులు

ఆతిథ్య ఉపన్యాసంలో వివరించిన ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఊర్వశి బుటాలియా



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 7 :
ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, ప్రచురణకర్త, కార్యకర్త, జుబాన్ బుక్స్ సహ వ్యవస్థాపకురాలు ఊర్వశి బుటాలియా, బుధవారం హైదరాబాదులోని గీతం విశ్వవిద్యాలయంలో 'ఆర్కైవ్ అన్వేషణలో స్త్రీవాదులు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం నిర్వహించింది. సాంప్రదాయ చారిత్రక రికార్డులలో తరచుగా కనిపించని మహిళలు, అణగారిన వర్గాల గొంతులు, అనుభవాలను వెలికితీయడంలో ఆర్కైవ్ ల ప్రాముఖ్యతను బుటాలియా విశ్లేషించారు. జుబాన్ ఆర్కైవ్ ప్రస్థానం నుంచి స్ఫూర్తి పొందుతూ, ఎవరి చరిత్రలు భద్రపరచబడుతున్నాయి, ఎవరి గొంతులు వినిపించడం లేదు అనే ప్రశ్నలను వేయడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. ప్రత్యామ్నాయ, సమాజ ఆధారిత ఆర్కైవ్ లు అణగారిన వర్గాల చరిత్రలను ఎలా మరింత స్పష్టంగా, సులభంగా అర్థమయ్యేలా చేయగలవో వివరించారు. దాదాపు 1,500 పోస్టర్లు, 120 మౌఖిక చరిత్ర ఇంటర్వ్యూల సేకరణ, డిజిటలైజేషన్ తో సహా, భారతదేశ వ్యాప్తంగా స్త్రీవాద ఉద్యమాలను నమోదు చేయడానికి జుబాన్ చేస్తున్న ప్రయత్నాల గురించి ఆమె వివరించారు. పరిరక్షణ, మెటాడేటా సృష్టి, కాపీరైట్, సమ్మతి వంటి సవాళ్లు, అలాగే చారిత్రక సామగ్రికి ప్రజల ప్రాప్యతను విస్తరించడంలో డిజిటల్ ఆర్కైవ్ ల పాత్ర గురించి కూడా ఆమె చర్చించారు. బుటాలియా డిజిటల్ ఆర్కైవ్ ను ప్రదర్శించి, ముఖాముఖి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరు అతిథిని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో 'మాంగల్య షాపింగ్ మాల్' ఎగ్జిబిషన్ మేళా



నిజాంపేట్, అక్టోబర్ 07,(మీడియా టుడే ప్రతినిధి)
అక్టోబర్ 07: దసరా, బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా నిజాంపేట్‌లోని శ్రీ కొలన్ రాఘవ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 'మాంగల్య షాపింగ్ మాల్' ఆధ్వర్యంలో భారీ ఎగ్జిబిషన్ మేళా ప్రారంభమైంది. ప్రముఖ బుల్లితెర యాంకర్, జబర్దస్త్ ఫేమ్ రష్మి గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా రష్మి గౌతమ్ మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చేలా వివిధ రకాల కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళల కోసం ఆకట్టుకునే శారీ కలెక్షన్స్ ప్రత్యేకంగా ఉన్నాయని చెప్పారు. నాణ్యమైన దుస్తులు రూ.99 నుంచే లభిస్తున్నాయని, పండుగ సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక ఆఫర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఘనంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ జన్మదిన వేడుకలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7



కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ జన్మదిన వేడుకలను కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, కార్పొరేటర్ ఆకుల ఉదయ్, యువజన కాంగ్రెస్ మాజీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్,హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పడాల రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్,మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిస్తూ, ప్రజలకు మరింత సేవ చేయాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్,ఇమ్రాన్,యువజనకాంగ్రెస్,టౌన్,అధ్యక్షులు ఉప్పారి విశాల్, కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు జూప శ్రావణ్ రెడ్డి, అర్జున్ గౌతమ్, మునిగంటి హరీష్, కిరణ్ యాదవ్, సామ్రాట్ చింటూ, రాష్ట్ర టిపిసిసి సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి అనురాగ్ దాసరపు, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షులు సుఫియాన్, ఎన్ఎస్పీ టౌన్ అధ్యక్షులు ఫైజాన్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పడాల రాహుల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బాలాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజలకు పారదర్శకంగా రేషన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 07:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని +నవీజ బాలాపూర్ డివిజన్--62లో ఉన్న బాలాపూర్ పాత గ్రామపంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రేషన్ షాప్ డీలర్లు టేకుల శశిధర్ రెడ్డి, ఇరువింటి సురేష్ గుప్తా, తిమ్మనీ సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, దీవీజ మాజీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, డివిజన్ ప్రెసిడెంట్ నిరుడు శ్రీరాములు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియలో మరింత పారదర్శకత ఏర్పడి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సేవలు మరింత సులభతరం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, చింతకింది భాను ప్రకాశ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, యువ నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన గడీల శ్రీకాంత్ గౌడ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 7 :




వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయపడిన పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన వారిని పటాన్‌చెరు మండల ఓ-ా ఇంచార్జ్, మాజీ్ గ్రూజ గడీల శ్రీకాంత్ గౌడ్ అపోలో ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రమాద వివరాలను ఆసుపత్రి వైద్యులను, బాధితుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అలాగే బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము అండగా ఉంటామని తెలిపారు.

అంగన్వాడి కేంద్రంలో 9వ పోషణ మాసం అవగాహన


కార్యక్రమం మన అంగన్ బడి మన బాధ్యత

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7



వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ రావిశెట్టి చంద్రయ్య, మరియు పంచాయతీ కార్యదర్శి కొండారెడ్డి, పిఎస్ హెచ్ఎం శ్రీకాంతరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్మేపల్లి సెక్టర్ సూపర్వైజర్ హిమ వర్షా రెడ్డి మరియు వెనుకే పెళ్లి సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ మరియు వెంకటేశ్వర్ల పల్లి ఆశ కార్యకర్త ఎర్రల శ్యామల మరియు బాలింతలు గర్భవతులు పాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం నేర్పించడం జరిగింది. అనంతరం బతుకమ్మలతో సంబరాలు జరుపుకొని విజయవంతం చేసినారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్గా ఎన్నికైన ప్రతికంఠం పూర్ణచందర్ రాజుకు సన్మానం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధి రాయిగిరిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల్లో డైరెక్టర్గా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ప్రతికంఠం పూర్ణచందర్ రాజు సమీప అభ్యర్థిపై 700 తేడాతో విజయం సాధించారు.వీరిని బుధవారం రోజు స్థానిక బ్రిలియంట్ పాఠశాల ఆవరణలో మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, అజీమొద్దీన్, పంజాల కృష్ణమూర్తి, జన్నాయికోడె యుగంధర్, తడ్క హరిబాబు, చెరుకు శ్రీనివాస్, చంద్రశేఖర్ రావు,నాగం యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టా బద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ యువజన నాయకులు కర్రె చంద్రశేఖర్

ఆలేరు ఆర్సీ అక్టోబరు7/మీడియా టుడే:



రాబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును పట్టాభద్రుల ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు కర్రె చంద్రశేఖర్ కోరారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన పట్టాబద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. 2023 సంవత్సరం నాటికి లేదా అంతకు ముందు డిగ్రీ పూర్తి చేసినా అర్హత కలిగిన పట్టా బద్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.పట్టాబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు సాధారణ ఎన్నికల ఓటు హక్కుకు భిన్నంగా ఉండటంతో అర్హత ఉన్న వారు ప్రత్యేకంగా పట్టా బద్రుల ఓటరుగా నమోదు చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.గతంలో పట్టాభద్రుల ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా మరొకసారి తమ పేరును నమోదు చేసుకోవలసిన అవసరం ఉందని కర్రె చంద్రశేఖర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, మండల ఉపాధ్యక్షులు మోటే శేఖర్, సీనియర్ నాయకులు దుద్దురు శ్రీశైలం, మండల సోషల్ మీడియా కన్వీనర్ గోపి వంశీ, ఓరుగంటి శ్రీధరా చారి, కర్రె లింగస్వామి, గోపి విజయ్, కర్రె చింటూ, గోపి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

చిర బోయిన మల్లేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు

ఆలేరు ఆర్సీ,

అక్టోబరు7/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చిరబోయిన మల్లేష్ యాదవ్ చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ముందుగా కీర్తిశేషులు చిరబోయిన మల్లేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాయితీ జగదీశ్వర్ రెడ్డి, వగ్గు మురళీ కృష్ణ,మాట్లాడుతూ 1981- 82 ఎస్ ఎస్ సి బ్యాచ్ చిన్ననాటి నుంచి చదువుకొని మా మిత్రుడు పేద ప్రజల కోసం సర్పంచుగా ఎనలేని కృషి చేశారని వారు అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాడని వారు పేర్కొన్నారు. బుధవారం రోజు వారి కుటుంబానికి మాకు తోచినంత ఆర్థిక సాయం అందించామని ఇకముందు కూడా వారి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా, ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గు మురళీకృష్ణ, కాయితీ జగదీశ్వర్ రెడ్డి, పగడాల రాజేశ్వరరావు, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఆకుల వెంకటేశ్వరరావు, రమాదేవి, అన్నపూర్ణ, ఉషారాణి, కేతోజ్ నరేందర్ చారి, ఆకుల చంద్రశేఖర్, వగ్గు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు, నిచ్చెన గుర్తుకే మన ఓటు

ఈయూ-టిఎంయూ-ఎన్ఎంయూ(EU--TMU--NMU) కూటమి అభ్యర్థులకు మద్దతుగా

ఆలేరు బస్టాండ్‌లో ప్రచారం నిర్వహించిన ఏఐటీయూసీ నాయకులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఏఐటీయూసీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా(ఈయూ–టిఎంయూ–ఎన్ఎంయూ(జుఖ––ువీఖ––చీవీఖ)కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ, బస్సు మరియు నిచ్చెన గుర్తులపై ఓటు వేయాలని ఆర్టీసీ కార్మికులను కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ, కార్మిక సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ బకాయిలు, పనిభారం, అధికారుల వేధింపులు తదితర సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ అవసరమని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా కార్మికుల సమస్యలు, హక్కులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలను ప్రధానంగా ముందుకు తీసుకెళ్లాలని, తమకు అండుబాటులో ఉండే ప్రతినిధులను ఎన్నుకోవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,నాయకులు పల్లె శ్రీను , కందుల మధు, కోరుటూరి శ్రీనివాస్, పొన్నబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్టుల ఆవేదన


- 2023 ప్రొసీడింగ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

2023లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన ప్రొసీడింగ్‌ను ప్రస్తుత నాయకులు, అధికారులు వెంటనే పరిశీలించి అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.యాదాద్రి భువనగిరి జిల్లాలో మన యూనియన్‌లో నిరుపేద జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారు. అద్దె ఇళ్లలో ఉంటూ ప్రతి నెలా ఇంటి అద్దె చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవితాంతం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులకు సొంత గూడు ఉండాలనే కోరిక కూడా నెరవేరకపోవడం బాధాకరం. 2023లో ఇచ్చిన ప్రొసీడింగ్‌పై ఇప్పటికైనా అధికారులు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి.ప్రస్తుత ప్రజాప్రతినిధులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి.యూనియన్ నాయకులు సంబంధిత అధికారులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి.ఇది ఒక్కరి సమస్య కాదు యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుపేద జర్నలిస్టులందరి ఆవేదన. అందరం ఒక్కటై, యూనియన్ నాయకత్వంలో ఐక్యంగా పోరాడితేనే ఈ సమస్యకు పరిష్కారం జరుగుతుంది.

ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆచార్య దేవోభవ అవార్డులు ప్రధానోత్సవము

ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ,అక్టోబరు 7/మీడియా టుడే:

తెలంగాణ రికగ్నైజర్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ ప్రవేటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు ఆచార్యదేవోభవ 2026 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్ హాజరై అనంతరం వారి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి మేమంటూ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మరియు ప్రైవేటు టీచర్ రక్షణ చట్టాన్ని అమలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర సలదరుడు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు బండిరాజుల శంకర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ , కోశాధికారి మరియన్న, మాజీ జిల్లా అధ్యక్షులు అచ్చయ గౌడ్, దణాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సభ్యులు రామిరెడ్డి,జిల్లా నాయకులు ఉపేందర్ రెడ్డి, వివిధ పాఠశాల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దత్తాయిపల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారం

ఆలేరు ఆర్సీ,

అక్టోబరు7/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుక విద్యుత్ స్తంభాల సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య మంగళవారం రోజు మార్నింగ్ వాక్ లో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంలో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ మరియు అవసరమైనా కొత్తది ట్రాన్స్ఫార్ అదేవిదంగా ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు తుర్కపల్లి విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతి వెంటనే స్పందించారు.అందులో భాగంగా దత్తాయిపల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులు మరియు ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాలు వేయడం జరుగుతుంది.ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్యకి, విద్యుత్ శాఖ ఏఈ భిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు,నాయకులకు గ్రామ ప్రజలకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి అందరికి పేరు పేరున గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

వన్యప్రాణివారోత్సవాల్లోభాగంగా విద్యార్థులకువ్యాసరచనపోటీలు

నేలకొండపల్లిఅక్టోబర్ 7

మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం (జెడ్ పి హెచ్ ఎస్)లో వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. అనంతరం విజేతలను ప్రకటించారు. ప్రథమ స్థానం.యం.నవ్యశ్రీద్వితీయ స్థానం ఎస్. స్టీఫెన్ పాల్.తృతీయ స్థానం డి. ఈశ్వర్.లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. నరేందర్ మాట్లాడుతూ, "వన్యప్రాణులు మన ప్రకృతి సంపదలో అంతర్భాగం. వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి, పర్యావరణం వన్యప్రాణుల పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెంపొందించాలని చెప్పారు.ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహనను పెంచుతాయన్నారు.అనంతరం విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పి.మంగేశ్వరి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.వన్యప్రాణులను కాపాడుదాం ప్రకృతిని పరిరక్షిద్దాం భవిష్యత్తును సంరక్షిద్దాం.అనిపిలుపునిచ్చారు.

ఆగండి... ఆలోచించండి... అడుగు వేయండి!

'అత్యాశే మోసగాడి ఆయుధం -- అప్రమత్తతే మీ కవచం"

"ఒక్క వ్యక్తి అప్రమత్తత -- ఒక్క కుటుంబాన్ని కాపాడితే..

ఒక్క కుటుంబం అప్రమత్తత - ఒక్క గ్రామాన్ని కాపాడుతుంది.

సైబర్ నేరాలపై పోరాటం ప్రజా ఉద్యమంగా మారాలి

సైబర్ మోసాలపై అవగాహన పోస్టర్లను విడుదల చేసిన ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్




గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 07)

ప్రజల అత్యాశ, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, "ఆగండి.. ఆలోచించండి.. ఆ తర్వాతే అడుగు వేయండి" అనే జాగ్రత్తను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. ఒక్క వ్యక్తి అప్రమత్తత ఒక కుటుంబాన్ని కాపాడుతుందని, ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మార్గదర్శకాల మేరకు సైబర్ జాగృక్త దివాస్ లో భాగముగా అక్టోబర్ నెలను సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాల నివారణ ప్రజా ఉద్యమంగా మారాలని పిలుపునిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సైబర్ మోసాలపై అవగాహన పోస్టర్లను ఎస్పీ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడికి అధిక లాభాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ యాప్‌లు, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ వంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి, ఏటీఎం, పిన్, యూ.పి.ఐ. పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, గుర్తుతెలియని లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు."ఆగండి.. ఆలోచించండి.. ఆ తర్వాతే అడుగు వేయండి" అనే జాగ్రత్తను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఏదైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు ఫోన్ చేసి, ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, బస్‌స్టాండ్లు, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాల నివారణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

టీఎన్జీవోస్ ఆఫీసులో చేనేత వస్త్ర ప్రదర్శన,సేల్స్ స్టాల్ ప్రారంభం

ప్రారంభించిన టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ వారిచే టీఎన్జీవోస్ యూనియన్ భవన్, వీడిఓస్ కాలనీ, ఖమ్మం నందు ఈ నెల 7 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ మరియు సేల్స్ స్టాల్ ను ఈ రోజు ఉదయం 10 గంటలకు పిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ స్టాల్ నందు అన్ని వర్గాల ఉద్యోగులు, ప్రజలు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ పాల్గొని చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీ జి ఎస్ సి ఓ (టెస్కో) శాఖ ఎడి వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా నాయకులు యర్రా రమేష్,తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి హరి కృష్ణ, సుధాకర్, బుర్రివెంకటేశ్వర్లు మరియు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మక్తల్‌లో ఇరిగేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

-రూ.4 కోట్లతో ఆధునిక భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి వాకిటి శ్రీహరి.

నారాయణపేట జిల్లా, అక్టోబర్ 7, మీడియా టుడే ప్రతినిధి:



మక్తల్ పట్టణంలో నాలుగు కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఇరిగేషన్ శాఖ భవన నిర్మాణానికి రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య శాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలు, సిబ్బంది విధుల నిర్వహణకు మెరుగైన వసతులు కల్పించేందుకు నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మక్తల్ పట్టణంలోని ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాల్లో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు మంత్రి తెలిపారు. గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు సూచించారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి అవసరమైన మున్సిపల్ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి సూచించారు.మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. సాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, నీటి పారుదల శాఖ ఈ ఈ గోపాల చారీ, డీ ఈ ఈ లు సురేష్,మహేశ్, శివుడు, వెంకట రమణ, శేఖర్, ఏ. ఈ లు, వార్డు కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీలో 'వన్ డే.. వన్ వార్డ్' సమీక్ష సమావేశం

కూకట్‌పల్లి, అక్టోబర్ 07

(మీడియా టుడే ప్రతినిధి)



ఆల్విన్ కాలనీ ఫేజ్--1లోని సాయి కళ్యాణ మండపంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో 'వన్ డే.. వన్ వార్డ్' సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జవీజ అధికారులతో కలిసి స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీల సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనుల్లో అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, రోడ్లపై, నాలాల్లో చెత్త వేయకుండా జవీజ అధికారులు, కాలనీ అసోసియేషన్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో జవీజ ఇంజినీరింగ్, జలమండలి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో 49 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల జిల్లా మీడియా టుడే

ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 07)



గద్వాల జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో మొత్తం 49 పోస్టులను కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 49 పోస్టుల్లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) కింద 36,ఆయుష్ కింద 08,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ) కింద 05 పోస్టులు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ gadwal.telangana.gov.in నుండి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు .అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 08 నుండి ప్రారంభంకాగా 13వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు సమర్పించాలని సూచించారు.పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు,వయోపరిమితి, ఎంపిక విధానం దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

7 గంటల కరెంట్‌తో పంటలు ఎండుతున్నాయి

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి: వంటేరు ప్రతాపరెడ్డి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 7

(మీడియా టుడే):



రైతుల పంటలను కాపాడేందుకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిం చాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజ కవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కేవలం 7 గంటల విద్యుత్ సరఫరాతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అందించిన విధంగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను నాణ్యంగా అందించాలని కోరారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ గుప్తా, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ముసీ భూసేకరణలో 60:40 వాటా ఇవ్వాలి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- 1400 గజాల ప్లాట్ ఇవ్వాలి.. ప్రతాప సింగారంలో 1750 గజాలు ఇస్తున్నారని వెల్లడి

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



ముసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో భూసేకరణ, ల్యాండ్ పూలింగ్ అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. భూ యజమానులు, రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని కోరారు.భూ యజమానులకు 1400 గజాల అభివృద్ధి చేసిన ప్లాట్ ఇవ్వాలని, ప్రతాప సింగారం వద్ద 1750 గజాలు ఇస్తున్నట్లు పేర్కొంటూ 60:40 నిష్పత్తిలో వాటా కల్పించాలని కోరారు. పరిహారం, ల్యాండ్ పూలింగ్ వాటా తదితర అంశాల్లో స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సల్ల వీరారెడ్డి, పంగా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భేటీ

- ప్రభుత్వ వైద్య సేవలు, మౌలిక వసతులపై చర్చ

- ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తాం

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్య సేవలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై చర్చించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య రంగంలోని సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

సిరిపురం లో సబ్ స్టేషన్ కోసం ఎమ్మెల్యే సహకారంతో ఉపముఖ్యమంత్రి కి వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 07:రామన్నపేట ప్రతినిధి

హైదరాబాద్ లో ప్రజాభవన్ వేముల వీరేశం ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలాగే వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకృష్ణ,మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, రాయిని రమేష్,పిట్ట వెంకట్ రెడ్డి,శంబాల వెంకటేష్,కలిసి సిరిపురంలో సబ్ స్టేషన్ కోసం ఎమ్మెల్యే సహకారంతో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసి సబ్ స్టేషన్ మంజూరు కోసం కలవడం జరిగింది. ఇందుకు గాను ఉప ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి లెటర్ ఇవ్వడం జరిగింది అందుకుగాను సిరిపురం పరిసర ప్రాంతాల వారు మరి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

ఆదర్శ్ నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- చిలకనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

- పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:

చిలకనగర్ డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 12లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులతో సమన్వయం చేసుకుని దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, శనిగరం తిరుమలేష్, ఫోటోల రాజు, పల్లె రాములు, బాబు, జనార్దన్, మధు నాయక్, నరేష్, శివరాం, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రపంచ పత్తి దినోత్సవం అక్టోబర్ 07

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు కొత్త పత్తి తెల్ల బంగారం రాక

పత్తి రైతుకు దిగుబడి టెన్షన్.. ఎలినినో ఎఫెక్ట్..

పత్తి కేవలం ఒక పంట మాత్రమే కాదు కోట్ల మందికి జీవనాధారం,

జౌళి రంగానికి మూలధారం



రావుల శ్రీనివాస్ మీడియా టుడే ఖమ్మం అక్టోబర్ 07:

పత్తి ఖరీఫ్ సీజన్ పంట, పంట కాలం దాదాపు 7 నుండి 8 నెలలు. తెలుగు రాష్ట్రాల్లో పత్తి సాగు ప్రధానమైనది దీనిని తెల్ల బంగారం అని పిలుస్తారు. పత్తి నూలు బట్టల తయారీకి ఉపయోగపడుతుంది. తెలంగాణలో పత్తి సాగు చాలా ఎక్కువ ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నప్పటికీ వర్షాభావం, మరియు పురుగుల ఉధృతి వల్ల దిగుబడిపై ప్రభావం పడింది.2026-27 సీజనుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీ్రా) క్వింటాలుకు రూ 8,267, పొడుగు పింజా రూ 8,667/-గా ఉంది. రాష్ట్రంలో 131 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రకటించింది కానీ కొనుగోలును ప్రారంభించలేదు.ఈరోజు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు వచ్చిన పత్తి ధర క్వింటాలుకు సరాసరిగా రూ 7,500 నుండి 8,300 వరకు విక్రయాలు జరగటంతో రైతులు నిరాశతో నిస్పృహతో ఉన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం 500 రూ బోనస్ ప్రకటించి రైతుకు న్యాయం చేయాలని అన్నారు.

మిదాని డిపోలో TWU ఎన్నికల ప్రచారం


కార్మికుల హక్కుల సాధన కోసం ఎఐఖకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 07 న్యూస్



ఎ+ా=ాజ యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఎఐఖ నాయకుడు అశ్వద్ధామ రెడ్డి మిదాని డిపోలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను కలిసి వారి సమస్యలు, హక్కులపై మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఎఐఖకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో ఎఐఖ అధికారిక గుర్తు "బాణం" గుర్తుకు ఓటు వేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిపోలోని పలువురు కార్మికులు, ఉద్యోగులతో వారు మాట్లాడి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిదాని డిపో గౌరవ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్తో పాటు పలువురు ఎఐఖ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి భారీగా నిధులు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7

కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ. 3.80 కోట్లుపొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1.50 కోట్లుహుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 85 లక్షలుహుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల వినియోగానికి దేవాదాయ శాఖ పరిపాలనా అనుమతులు జారీ చేసింది.కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ. 3.80 కోట్లుహనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.3,80,33,750ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.ఈ నిధులతో 5 అంతస్తుల రాజగోపురం, ప్రాకార మండపం/బౌండరీ వాల్, దక్షిణ మరియు పశ్చిమ వైపులా 3 అంతస్తుల రాజగోపురాలు, కార్యాలయ భవనం, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.లి 5 అంతస్తుల రాజగోపురం - రూ.65 లక్షలులి ప్రాకార మండపం/బౌండరీ వాల్ - రూ.1.06 కోట్లులి దక్షిణ వైపు 3 అంతస్తుల రాజగోపురం - రూ.35 లక్షలులి పశ్చిమ వైపు 3 అంతస్తుల రాజగోపురం - రూ.35 లక్షలు కార్యాలయ భవనం - రూ.1.04 కోట్లు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం - రూ.17 లక్షలు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం - రూ.17 లక్షలుఅలాగే పనుల అమలుకు అవసరమైన నిధుల కోసం దేవస్థానం వద్ద ఉన్న 9 ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఖీణ=o) నుంచి గరిష్టంగా రూ.3,85,29,060 వరకు ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది.పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయానికి రూ.1.50 కోట్లుసిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.1.50 కోట్ల నిధుల వినియోగానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఈ నిధులతో 5 అంతస్తుల రాజగోపురం నిర్మాణంలో మిగిలిన పనులకు రూ.50 లక్షలు, ఆలయం చుట్టూ ప్రాకార మండపం నిర్మాణానికి రూ.1 కోటి ఖర్చు చేయనున్నారు.ఆలయం వద్ద ఉన్న 5 ఖీణ=ల నుంచి అవసరమైన మేరకు గరిష్టంగా రూ.1.50 కోట్లను ఉపసంహరించుకుని ఆమోదించిన అభివృద్ధి పనులకు వినియోగించేందుకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.85 లక్షలుసిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు ఆలయం వద్ద ఉన్న ఖీణ=ల నుంచి రూ.85 లక్షల వరకు నిధులు ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.ఈ నిధులతో: పట్నాల మండపం నిర్మాణం - రూ.40 లక్షలు బోనాల మండపం నిర్మాణం - రూ.40 లక్షలు ప్రసాదం తయారీ కాంప్లెక్స్ - రూ.5 లక్షలువెరసి మొత్తం రూ.85 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నిబంధనల మేరకేని ధులవినియోగం ఆమోదించిన ప్లాన్లు, అంచనాలు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగానే నిధులను వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పనులకు వాస్తవంగా అవసరమైన మేరకు మాత్రమే ఖీణ=ల నుంచి నిధులు ఉపసంహరించుకోవాలని, మిగిలిన మొత్తాన్ని ఖీణ=లలోనే కొనసాగించాలని ఆదేశించింది.నిధుల ఉపసంహరణ, ఖీణ=ల వివరాలు, ఖర్చు చేసిన మొత్తం తదితర అంశాలతో పూర్తి నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల భక్తులు, ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

రూ.కోట్ల విలువైన భూముల అక్రమ లావాదేవీలు

ఐదుగురు నిందితుల అరెస్ట్ -మధ్యవర్తుల పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 07

నకిలీ జి పి ఏ, తప్పుడు స్థిరాస్తి పత్రాలను ఉపయోగించి విలువైన భూములను అక్రమంగా విక్రయించిన కేసులో ఐదుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనకు సంబంధించి క్రైం నెం.414/2025 కింద బి ఎన్ ఎస్ లోని పలు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.కీసర మండలం చీర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 94లో ఉన్న సుమారు 18 ఎకరాల 19 గుంటల భూమికి సంబంధించి ఈ అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అసలు యజమానుల పేర్లతో నకిలీ జిపిఏ సృష్టించి, దానిని ఆధారంగా చేసుకుని పలు ప్లాట్లకు సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.దర్యాప్తులో భాగంగా బసరికారి శ్రీనివాస్ రావు, బర్లపాటి ఆనంద్, బొర్రా వెంకటేష్, మిర్ సాదిక్ అలీ, రామిడి సత్తి రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నకిలీ పత్రాల ఆధారంగా ప్లాట్ల లావాదేవీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.ప్లాట్ నంబర్లు 21, 28, 38, 59, 129, 145లకు సంబంధించి సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేయడంతో పాటు, అనంతరం కొన్ని ఆస్తులకు సేల్ డీడ్‌లు, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జిపిఎ లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో కొందరు నిందితులు సాక్షులుగా సంతకాలు చేసి నగదు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ నేరపూరిత లావాదేవీలలో తటాకం నారాయణ శర్మ, జూపల్లి రవీందర్ మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైన నేపథ్యంలో వారి పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. నకిలీ పత్రాల తయారీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సహకరించిన వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసులు మరింతగా విచారణ చేస్తున్నారు.అరెస్టు చేసిన నిందితులను చట్టప్రకారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయం, కొనుగోలుదారుల వివరాలు, ఇతర ఆస్తి నేరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

స్థిరాస్తులు కొనుగోలు చేసే ముందు రెవెన్యూ రికార్డులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఆస్తి వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచించారు. అనుమానాస్పద స్థిరాస్తి లావాదేవీలు లేదా నకిలీ పత్రాలపై



సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కేసును జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి మార్గదర్శకత్వంలో కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేశ్, ఎస్ఐ ఎస్. అనిల్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

సిపిఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

కార్డియాక్ అరెస్ట్‌తో ఏటా లక్షలాది మరణాలు - సమాజ భాగస్వామ్యంతోనే ప్రాణాలను కాపాడగలం

పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 7):

కార్డియాక్ అరెస్ట్ కారణంగా ప్రతి సంవత్సరం దేశంలో, రాష్ట్రంలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి ఆకస్మిక మరణాలను నివారించడంలో సిపిఆర్ కీలక పాత్ర పోషిస్తుందని పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సిపిఆర్‌పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, గుండె అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు వెంటనే అందించే అత్యవసర ప్రాణరక్షణ చర్యనే సిపిఆర్ (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్) అంటారని తెలిపారు.కార్డియాక్ అరెస్ట్ జరిగిన వెంటనే తొలి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఛాతీపై ఒత్తిడి ఇవ్వడం ద్వారా మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణ కొనసాగించే అవకాశం ఉంటుందని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో వెంటనే 112కు సమాచారం అందించి, శిక్షణ పొందిన వారు సిపిఆర్ ప్రారంభించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.కార్డియాక్ అరెస్ట్ వల్ల సంభవించే మరణాలను తగ్గించాలంటే కేవలం వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని డాక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరైనా సిపిఆర్ విధానంపై అవగాహన కలిగి ఉంటే అత్యవసర సమయంలో ఎంతోఉపయోగపడుతుందని పేర్కొన్నారు."ఒక ప్రాణాన్ని కాపాడటం అంటే ఒక కుటుంబాన్ని కాపాడినట్లే" అని ఆమె అన్నారు. ప్రజలు సిపిఆర్‌పై అవగాహన పెంచుకొని, అవసరమైన సమయంలో ధైర్యంగా ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ అక్బర్ ఐదుగురు స్వచ్ఛందంగా ఎంపికైన ట్రైనర్లకు సిపిఆర్ విధానంపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు. బత్తుల వెంకటేష్, బోనాస్ చంద్రశేఖర్, సాయి మోహనకృష్ణ, మల్లర



శంకర్, బుద్దుల శ్రీకాంత్ రెడ్డి ట్రైనర్లుగా శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శాంతాబాయి, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారి బాదం రాజేశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్ గోవింద సుజాత, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎంలు మల్లిక, టీ. సరస్వతి, ఆశా కార్యకర్తలు జయమ్మ, షమీం, ఎస్. వరలక్ష్మి, డి. విజయలీల, గ్రామపంచాయతీ ఈఓ శివకృష్ణ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్‌లో జీవీ మాల్ ప్రారంభం

- ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:

ఉప్పల్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీ మాల్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మాల్ నిర్వాహకులు ఉమా మహేశ్వర్ రావు, కృష్ణమూర్తి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ వాణిజ్యపరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జీవీ మాల్‌లో మంచి నాణ్యత కలిగిన బట్టలు అందుబాటులో ఉండటం సంతోషకరమన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాల్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ భూమి కేటాయించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



చిలుకానగర్ డివిజన్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్, హెల్త్ క్లినిక్, వాకింగ్ ట్రాక్, లైబ్రరీ, హెల్త్ క్లబ్, హెల్ప్ డెస్క్ తదితర సౌకర్యాలతో ప్రత్యేక సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. చిలుకానగర్ పరిధిలో సుమారు 600 మంది వృద్ధులు ఉన్నారని, వారికి ఆరోగ్య, సామాజిక, ప్రభుత్వ సేవలు ఒకే చోట అందేలా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం లక్ష్మీ స్టార్చ్ పరిశ్రమకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో సుమారు 10 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.వృద్ధుల సంక్షేమం కోసం ప్రతిపాదనను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బొమ్మగోని దాస్ గౌడ్, బోడ విద్యాసాగర్, షామీర్‌పేట చంద్రయ్య, ఆర్.ఎస్. శంభు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్

తక్షణమే రాజీనామా చేయాలి

ఏఐవైఎఫ్ డిమాండ్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 7):



భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.దేశంలో 13.30 కోట్ల ఓట్లను బిజెపి ప్రభుత్వం కనుసన్నల్లో కొల్లగొట్టారని, ఇందుకు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పూర్తి బాధ్యత వహించాలనిఆరోపించారు. బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తున్న జ్ఞానేష్ కుమార్ ఎన్నికల కమిషనర్ గా కొనసాగడానికి ఏ మాత్రం అర్హుడు కాదని హెచ్చరించారు.జ్ఞానేష్ కుమార్, ప్రధాని మోడీ, అమిత్ షా చెప్పిన విధంగావ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు చెందిన కొన్ని కోట్ల ఓట్లను తొలగించి, బిజెపికి అనుకూలంగా ఉన్నవారి ఓట్లను మాత్రమే జాబితాలో ఉంచడం దారుణమని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.అప్పుడు బ్రిటిష్ వాళ్ళ నుంచి దేశ స్వాతంత్ర్యం కోసం ఏ విధంగా పోరాటం చేసి దేశాన్ని సాధించుకున్నామో, అదే విధంగా నేడు యువత, విద్యార్థులు, మేధావులు అందరూ ఏకమై ఈ ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు అఖిల భారత యువజన సమాఖ్య ముందుండి దేశ ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడుతుందని తెలిపారు. దేశంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా విద్యార్థి, యువజన సంఘాలు, వామపక్ష పార్టీలు ముందుండి పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శ ఏ మధు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ , యూసఫ్, కిరణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కాలనీ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- గన్‌పార్క్ వద్ద మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 7:



సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామ పరిధిలో 45 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని తెలంగాణ అమరవీరుల కుటుంబాల కోసం ప్రత్యేక కాలనీ నిర్మించి ఇళ్ల స్థలాలు కేటాయించాలనే నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ, వివిధ ఉద్యమ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.అమరవీరుల కుటుంబాలు, నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలు, ఉద్యమకారులు, స్థానిక రైతులకు మాత్రమే భూమి కేటాయించేలా పారదర్శక ప్రక్రియ పాటించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు, జేఏసీ ప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డా. దేవరకొండ సతీష్‌కు భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు

- సామాజిక సేవలకు గాను గోవాలో ప్రతిష్ఠాత్మక పురస్కారం

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



సమాజ సేవా రంగంలో విశిష్ట సేవలందించిన తెలంగాణకు చెందిన సామాజిక కార్యకర్త, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి డా. దేవరకొండ సత్యనారాయణ (సతీష్)కు భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు--2026 లభించింది .సెప్టెంబర్ 26న గోవాలోని పణజిం మాక్వినెజ్ ప్యాలెస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్, నూతన--పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి అడ్వా. శ్రీపాద్ యెస్సో నాయక్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.సామాజిక కార్యకర్తగా, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శిగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

వీధి కుక్కకు సిజేరియన్

ఏడు కుక్క పిల్లలకు ప్రాణదానం

జంతు ప్రేమికుల మానవతా దృక్పథం అభినందనీయం



కోదాడ, అక్టోబర్ 07 (మీడియా టుడే):-

కోదాడ పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో డ్రైనేజీలో పడిపోయిన నిండు గర్భిణీ వీధి కుక్కకు అత్యవసరంగా సిజేరియన్ శస్త్రచికిత్స నిర్వహించి ఏడు కుక్క పిల్లలను సజీవంగా కాపాడారు.ఆహారం, నీరు లేక నీరసించిన కుక్కకు ప్రసవ సమయంలో ఓ కుక్కపిల్ల బయటకు వచ్చి ఇరుక్కుపోవడంతో తీవ్రంగా ఇబ్బందిపడుతోంది. పరిస్థితిని గమనించిన జంతు ప్రేమికులు గాడిపర్తి కృష్ణవేణి సీతారాం కుటుంబ సభ్యులు తమ కారులో కుక్కను కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించారు.కుక్కను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య అత్యవసరంగా చికిత్స ప్రారంభించారు. ప్రసవానికి ఆటంకంగా ఉన్న మృత కుక్కపిల్లను తొలగించి, అనంతరం సిజేరియన్ శస్త్రచికిత్స ద్వారా మరో ఎనిమిది పిల్లలను బయటకు తీశారు. మొత్తం రెండు పిల్లలు మృతి చెందగా, ఏడు పిల్లలు సజీవంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం తల్లి కుక్కతో పాటు ఏడు పిల్లలను జంతు ప్రేమికుల కుటుంబం తమ ఇంటికి తీసుకెళ్లి సంరక్షణ బాధ్యతలు చేపట్టింది. సకాలంలో స్పందించకపోతే తల్లి కుక్కతో పాటు పిల్లల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడేదని వైద్యులు తెలిపారు.మూగజీవిపై మానవతా దృక్పథంతో స్పందించి చికిత్సకు తరలించిన గాడిపర్తి కృష్ణవేణి సీతారాం కుటుంబాన్ని డాక్టర్ పెంటయ్య అభినందించారు. శస్త్రచికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ పాల్గొన్నారు.

జల భద్రతతో కూడిన 'వికసిత భారత్' లక్ష్యంగా సీఎస్ఐఆర్--ఎన్జీఆర్ఐ

- భూగర్భ జలాల అన్వేషణపై అధునాతన సాంకేతికతలతో శిక్షణ

- నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం: డాక్టర్ రాజేంద్ర సింగ్

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



దేశంలో పెరుగుతున్న నీటి సవాళ్లను ఎదుర్కొంటూ జల భద్రతతో కూడిన 'వికసిత భారత్' సాధన దిశగా సీఎస్ఐఆర్--జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ) కృషి చేస్తోంది. సంస్థ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ నాయకత్వంలో భూగర్భ జలాల అన్వేషణ, నైపుణ్యాభివృద్ధి, శాస్త్రీయ నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.భారత ప్రభుత్వ 'నైపుణ్య భారతం' కార్యక్రమంలో భాగంగా 10 రోజుల 'భూనీర్--2026' భూగర్భ జల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులకు ఆధునిక భూభౌతిక సాంకేతిక పరిజ్ఞానంపై క్షేత్రస్థాయి శిక్షణ అందిస్తున్నట్లు మానవ వనరుల విభాగం అధిపతి డాక్టర్ ఈ.వి.ఎన్.ఎస్.కె. బాబు తెలిపారు.

నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం

కార్యక్రమానికి 'వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ రాజేంద్ర సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నీటి సంరక్షణ కేవలం సాంకేతిక చర్యలతో సాధ్యం కాదని, రైతులు, స్థానిక ప్రజల చురుకైన భాగస్వామ్యం అవసరమని ఆయన అన్నారు. తరుణ్ భారత్ సంఘ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలతో వేలాది చెక్‌డ్యామ్‌లు నిర్మించి నదులు, బావుల పునరుజ్జీవనానికి కృషి చేసినట్లు తెలిపారు.

కృత్రిమ మేధతో భూగర్భ జలాల అన్వేషణ

శిక్షణలో విద్యుత్ నిరోధకత భౌగోళిక చిత్రీకరణ, భూగర్భ విద్యుదయస్కాంత సాంకేతికత వంటి ఆధునిక పద్ధతులతో పాటు భూభౌతిక సమాచార విశ్లేషణలో కృత్రిమ మేధ, యంత్ర అభ్యసన పద్ధతుల వినియోగంపై శిక్షణ ఇస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సుభాష్ చంద్ర తెలిపారు.శాస్త్రీయ పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించడం ద్వారా భూగర్భ జలాల అన్వేషణ, సుస్థిర నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించడంలో సీఎస్ఐఆర్--ఎన్జీఆర్ఐ కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

కొడకండ్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

-మండల అధ్యక్షుడు నేతి ఉపేందర్

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే, అక్టోబర్ 07:

కొడకండ్ల మండలంలోని వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయులతో నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా నేతి ఉపేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాత్రికేయుల ఐక్యత,సంక్షేమం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రెస్ క్లబ్ తరపున కృషి చేయాలని నిర్ణయించారు. గౌరవ అధ్యక్షుడిగా వెంకన్న శర్మ, ప్రధాన కార్యదర్శి ధరావత్ అశోక్ నాయక్, ఉపాధ్యక్షుడు రెహమాన్, కోశాధికారి శ్రీనివాస్, సహాయక కార్యదర్శి వీర దాసు నవీన్ ,సలహాదారులు నర్మెట శేఖర్, కృష్ణ శర్మ, దక్షిణామూర్తి,బాల్నే వెంకన్న, దండేపల్లి శ్రీనివాస్, గోరెంట్ల నగేష్,సోమేశ్వర్, నాగరాజు,రఘునందన్, పొన్నం వెంకన్న, శ్రావణ్ ఎంపికయ్యారు.నూతనంగా ఏర్పడిన కమిటీ ద్వారా కొడకండ్ల మండలంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయనున్నట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. పాత్రికేయుల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

జెవివి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

జిల్లా కన్వీనర్ - వైవి



కోదాడ, అక్టోబర్ 07 (మీడియా టుడే):-

అక్టోబర్ 10,11 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ఆరవ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఈ మహాసభలకు జనవిజ్ఞాన వేదిక ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక అనేది ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు మూఢనమ్మకాలను అరికట్టడానికి కృషి చేస్తున్న ఒక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థ.ఈ సంస్థ నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు:విద్యా మరియు విద్యార్థుల కార్యక్రమాలు చెకుముకి సైన్స్ సంబరాలు: పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్స్ క్విజ్ పోటీలు మరియు ప్రదర్శనలు నిర్వహిస్తారు. చెకుముకి సైన్స్ మాస పత్రిక: పిల్లలలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ సైన్స్ పత్రికను ప్రచురిస్తుంది. సైన్స్ ప్రయోగాల పోటీలు: ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మార్గాల్లో విద్యార్థులకు సైన్స్ మోడల్స్ , ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తుంది. మూఢనమ్మకాల నిర్మూలన , అవగాహన చేతబడులు, బాబాల మోసాల బట్టబయలు: మంత్రాలు, తంత్రాలు, బాబాల పాచికలు , అద్భుతాల వెనుక ఉన్న విజ్ఞానాన్ని (మేజిక్ వెనుక సైన్స్) ప్రజలకు ప్రదర్శించి మూఢనమ్మకాలను అరికడుతుంది. ఖగోళ విజ్ఞాన ప్రచారం: గ్రహణాలు, తోకచుక్కలు వంటి ఖగోళ వింతలపై ఉన్న అపోహలను తొలగించి, టెలిస్కోప్‌ల ద్వారా ప్రజలకు వాటిని వీక్షించే అవకాశం కల్పిస్తుందనీ. సామాజిక , ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు సాంస్కృతిక కళాయాత్రలు: నాటకాలు, వీధి నాటకాలు, పాటలు మరియు కళారూపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, అక్షరాస్యత మరియు సామాజిక అంశాలపై ప్రచారం చేస్తుందనీ. ప్రజా ఆరోగ్యం ఉ పర్యావరణం: ఉచిత వైద్య శిబిరాలు, మూలికా వైద్యంపై అవగాహన, మరియు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై సదస్సులు నిర్వహిస్తుంది. అక్షరాస్యత , సారా వ్యతిరేక ఉద్యమాలు: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత పెంపు మరియు సారా వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది.. సెమినార్లు , ప్రచురణలు వర్తమాన సామాజిక, సైన్స్, వ్యవసాయ మరియు ఆర్థిక అంశాలపై నిపుణులతో సెమినార్లు, వెబ్‌నార్లు నిర్వహిస్తుందనీ. సామాన్యులకు సైన్స్ సులభంగా అర్థమయ్యేలా పుస్తకాలు మరియు కరపత్రాలను ప్రచురిస్తుందనీ వీరాంజనేయులు తెలిపారు

వార్డు 9లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



భైంసా అక్టోబర్ 07 మీడియా టుడే
జిల్లా ప్రతినిధి

భైంసా పట్టణంలోని 9వ వార్డులో బుధవారం స్మార్ట్ కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ తాలోడ్ రాధిక శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి రావడం ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భాజపా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహా ముదిరాజ్ ఆధ్వర్యంలో " సేవా సంకల్ప్" కార్యక్రమం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 07



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా "సేవా సంకల్ప్" కార్యక్రమంలో సంగెం గ్రామ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు శాలువాతో సన్మానించిన భారతీయ జనతా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహా ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతము చేయడమే కాకుండా పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం పద్మ లాలయ్య గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ మెడమోని రాధిక వీరేశం ముదిరాజ్, మాజీ వార్డ్ మెంబర్ గంగాపురం రాజేశ్వరి రవి గౌడ్, బూత్ అధ్యక్షులు చెక్క ఇస్తారి ముదిరాజ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం భాస్కర్ గౌడ్, దుబ్బ పోచయ్య, బూత్ అధ్యక్షులు గంగాపురం లాలయ్య గౌడ్, మహిళా మోర్చ నాయకురాలు మంద పద్మ, గంగాపురం లింగస్వామి, ఎస్. సత్తిరెడ్డి, గంగాపురం కిష్టయ్య, కే. సత్తిరెడ్డి, గంగాపురం శంకరయ్య తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



సారంగాపూర్ అక్టోబర్ 07 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మలక్ చించోలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 72వ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వన్యప్రాణుల ప్రాముఖ్యత, జీవవైవిధ్య పరిరక్షణపై అటవీ అధికారులు అవగాహన కల్పించారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారి రామకృష్ణరావు, ఉప అటవీ క్షేత్రాధికారి మహ్మద్ నజీర్‌ఖాన్, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓపెన్ నాలాకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 07 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ 57వ డివిజన్ అల్మాస్‌గూడ పరిధిలోని సౌభాగ్య లక్ష్మీ నగర్ కాలనీ నుంచి పోచమ్మ కుంట వరకు ఉన్న ఓపెన్ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఓపెన్ నాలాపై బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓపెన్ నాలా కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నాలాకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తయితే ఓపెన్ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడి స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ కుమార్ ని వెంటనే అరెస్ట్ చేయాలి.

రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 7):

ఏఐఎస్ఎఫ్(ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట టీఎన్జీఓ భవన్ యందు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ దేశవ్యాప్తంగా 12 కోట్ల కోట్లు తొలగించడానికి పథకం సిద్ధం చేశారని వారన్నారు. ఎన్నికల సంఘంలో ఉన్న ఇతర ఇద్దరు కమిషనర్లు గత పది మాసాలుగా 14 సార్లు అభ్యంతర వ్యక్తం చేస్తున్నప్పటికీ వారి మాటలను ఖాతరు చేయకుండా నిరంకుశంగా, ఏకపక్షంగా ఎన్నికల కమిషనర్ నిర్ణయాలు తీసుకున్నారని వెంటనే జాతీయ ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల సమస్య విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు ?7,000 కోట్ల బకాయిలకు, అనంతర కాలంలో పేరుకుపోయిన ?4,000 కోట్లకు పైగా బకాయిలు కలిపి, ప్రస్తుతం ?11,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద విద్యా శాఖ ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమస్యలపై ఎటువంటి సమీక్ష నిర్వహించకుండా లక్షలాది మంది విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారాని సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ సమస్యల పరిష్కారాలు గడప కూడా దాటడం లేదని ఎద్దేవా చేసారు. పేద విద్యార్థుల పట్ల ఏ మాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ బకాయిల కారణంగా మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇప్పటికే వందలాది విద్యాసంస్థలు మూతపడగా, మరెన్నో మూతపడే పరిస్థితి ఏర్పడిందని, వేలాది మంది అధ్యాపకులు, ఉద్యోగుల ఉపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులు, విద్యాసంస్థలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న జీవో ఎంఎస్ నెం. 7, 8, 9లను వెంటనే రద్దు చేయాలని, విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని తక్షణమే నియమించాలని, ప్రభుత్వ విద్యారంగ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈవో, డీఈవో తదితర విద్యాశాఖ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంలో మరింత జాప్యం చేస్తే, రాష్ట్రవ్యాప్తంగా మరోమారు కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుమల ప్రేమ్ కుమార్,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరేష్, అచ్చంపేట నియోజకవర్గ నాయకులు ఫన్నీ చరణ్, శ్రావణ్, ప్రిన్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు సన్మానం



మీడియా టుడే ఎర్రుపాలెం:

భారతదేశానికి ఎక్కువకాలం దేశ ప్రధానిగా సేవలు అందించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలను ఆయాలను,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆదేశం మేరకు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు సేవామూర్తులకు సన్మాన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మదిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని (రామచంద్రపురం)ఎస్సీ కాలనీలోని అంగన్వాడి (టు) సెంటర్ అంగన్వాడి టీచర్ దేవరకొండ వీర కుమారి, ఆయా కాకాని సునీతను అదేవిధంగా ఆశా వర్కర్ కందుకూరి కోటమ్మ ను బిజెపి మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్ పార్టీ నాయకులు సమక్షంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవా రంగంలో చిన్న పిల్లలను ఆరోగ్య పోషణ వారి సంరక్షణ విషయంలో అంగన్వాడీల పనితీరు కీలకమైన అంశం అన్నారు. నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన భారతదేశానికి 25 సంవత్సరాలు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో దేశ సేవలో కొనసాగుతున్న తరుణంలో అంగన్ మిలన్ సేవ కార్యక్రమంలో భాగంగా బడుగు బలహీన వర్గాల సేవలను గుర్తింపుగా మండలంలోని అయ్యవారిగూడెం, ఎన్టీఆర్ కాలనీలో పలుసన్మానాలు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, దళిత మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు, ఖమ్మం జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి కొమ్మినేని కృష్ణారావు, మండల ఉపాధ్యక్షుడు రాంబాబు, సీనియర్ నాయకులు అద్దంకి నాగేశ్వరావు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై కేజీబీవి లో అవగాహన సదస్సు

అనుమానాస్పద కాల్స్‌ను స్వీకరించవద్దు..ఏఎస్ఐ చంద్రశేఖర రావు

మీడియా టుడే ఎర్రుపాలెం:



రోజురోజు కు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థును లు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలపై బుధవారం ఏఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర రావు కళాశాల ఎస్ఓ సరిత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఫోన్ కాల్స్ గాని ఓటీపీలు కానీ బ్యాంకు లావాదేవీలు గురించి మోసపూరితమైన మెసేజీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని అలాంటి డిజిటల్ మోసాల్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలు భయపడకుండా ధైర్య సాహసాలతో ప్రతిఘటించాలని, ఏమైనా సందేహాలు అనుమానాలు వచ్చినా వెంటనే నిర్భయంగా సంకోచించకుండా' 1930 ' నెంబర్ కి కాల్ చేయాలని ఆయన తెలిపారు. రక్షణలో భాగంగా అపరిచితులు, సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్ల పట్ల స్పందించి తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే మీ చెంతకు చేరుకుంటామని విద్యార్థులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శివప్రసాద్,మౌనిక, ఉపాధ్యాయునీయులు రేణుక ,అనిత ,కృష్ణవేణి, ఉమామహేశ్వరి, దేవి, జ్యోతి ,సావిత్రి ,స్వప్న, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉమామహేశ్వరంలో నిర్వహించే అన్నదానానికి దాతలు విరాళం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 7):



అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని బుధవారం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన దంపతులు మర్యాద హరీష్ రెడ్డి, ఉమామహేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం లోప్రతిరోజూ నిర్వహించే నిత్యాన్నదానానికి ఉత్తమ వంతుగా 1,1,116/- (లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళం అందజేశారు. ఈ సందర్భంగాశ్రీ ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు ప్రధాన అర్చకులు వీరయ్య దాతలను ఆశీర్వదించి సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

బైకును ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్ర గాయాలు

మీడియా టుడే అచ్చంపేట
(అక్టోబర్ 7):



అచ్చంపేట పట్టణంలోని గిరిజన భవన్ మలుపు వద్ద ప్రధాన రహదారిపై బుధవారం బైక్ను బలంగా ఢీకొన్న ఘటనలో చెన్నారం గ్రామానికి చెందిన శివకోటి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రైవేటు వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారు వేగమే కారణమని స్థానికులు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరెడ్డి


నేలకొండపల్లి అక్టోబర్ 7 మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి మండల పరిధిలోని అనంత నగర్ లోని ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కాలేజీ లో బుధవారంసైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ఎవరై నా అనుమానితుల ఫోన్ కాల్స్ మెసేజ్లకు చేస్తే రిప్లై ఇవ్వద్దని. ఆయన చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు అడిగిన ఇవ్వవద్దని.బ్యాంకులలో మీకు లోన్స్ మంజూరు అయినాయని ఓటిపి చెప్పాలని మీఫోన్స్ కి వచ్చే మెసేజెస్ కి, ఫోన్ కాల్స్ కి ఎవరూ రిప్లై ఇవ్వద్దని, రిప్లై ఇస్తే మీరు మోసపోతారని ఆయన చెప్పారు.ఆన్లైన్ షాపింగ్లలో జరిగే మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒక వ్యక్తిని పోలిన వాయిస్ తో కాల్ చేసి నేను ఆపదలో ఉన్నాను అంటూ డబ్బులు పంపమని లేదా నీకు ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తున్నాను డబ్బులు పంపమని ఎవరైనా చెప్పినా నమ్మవద్దని ఆయన విద్యార్థులకు చెప్పారు. వీడియో కాల్స్ చేసి మీ అబ్బాయి లేదా అమ్మాయి ఎయిర్పోర్ట్ నందు అరెస్టు అయ్యారుమీ అబ్బాయి లేదా అమ్మాయి పై గంజాయి కేసులు ఉన్నాయని బెదిరిస్తూ డిజిటల్ అరెస్టు మోసాలకు పాల్పడే వారి యొక్క మాటలను నమ్మవద్దని ఆయన చెప్పారు , కొంతమంది ఫేక్ ప్రొఫైల్ పెట్టుకొని అధికారులమంటూ ఇతరులను నమ్మిస్తూ వారి వద్ద నుండి డబ్బులు ట్రాన్స్ఫర్ చేపించుకుంటారని, అపరిచితులతో ఆన్లైన్లో పరిచయం ఏర్పడి మాట్లాడినప్పుడు వాళ్లతో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.ఆన్లైన్లో ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులనువారి ఫోటోలను అబ్యూజ్డ్ గా క్రియేట్ చేసి డబ్బులను డిమాండ్ చేస్తూ హరాస్మెంట్ బ్లాక్ మెయిల్ చేస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు,ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత కుటుంబ ఫొటోస్ వీడియోస్ ను ఆన్లైన్లో పబ్లిక్ గా షేర్ చేయవద్దని.సరైన సెక్యూరిటీ సెట్టింగ్స్ పెట్టుకోని తమ ఇంస్టాగ్రామ్ స్నాప్ చాట్, ఫేస్బుక్,వాట్సప్ లలో అకౌంట్లనుఉపయోగించుకోవాల, సోషల్ మీడియాలో వీడియోస్ కి రేటింగ్స్ ఇస్తే డబ్బులు ఇస్తామని పార్ట్ టైం జాబ్ ఉందని ఎవరైనా నమ్మించి ఏదైనా లింకులు పంపించి ఓపెన్ చేయమంటే చేయవద్దని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఒకవేళ ఎవరైనా అలా నమ్మించి తమ అకౌంట్లో నుంచి డబ్బులు దొంగిలించినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ 1930 కి కాల్ చేయాలని.18 సంవత్సరాల లోపు మైనర్ బాల బాలికలు ఎవరు డ్రైవింగ్ చేయరాదని వారికి వాళ్ళ తల్లిదండ్రులు ఎవరు మోటార్ సైకిల్ లేదా వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఒకవేళ అలా డ్రైవింగ్ చేసినట్లయితే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవలసి ఉంటుందని ఆయన చెప్పారు.18 నుంచి 30 సంవత్సరాల లోపు యువత రోడ్లమీద వాహనాలు నడుపు సమయంలో లెఫ్ట్ సైడ్ మాత్రమే ఓవర్టేక్ చేయవద్దని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ ని పాటించాలని, మోటార్ సైకిల్ పై వెళ్లు వ్యక్తులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని. వాహనాలను నడిపేవారు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపు వారిపై చట్టరీత్య చర్య లు తీసుకుంటామని చెప్పారు.విద్యార్థులందరు మంచి క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు బోధించు విద్యను శ్రద్ధగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి విజయ కుమారి, వైస్ ప్రిన్సిపల్ దుర్గా, పోలీస్ సిబ్బంది శివ లాల్, సతీష్, ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం.

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 07 :



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ని అభినందిస్తూ నేడు అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్, కరీంనగర్లో ఘనంగా సన్మానించారు.అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్ మరియు అలయన్స్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల అన్నారెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెర్మాల వెంకటేశ్వర్లు, చెర్మాల పల్లవి, పవన్ కుమార్ వైద్య. డా. ఎ. శ్రీనివాస్ , కొంజర్ల మహేష్,పూలాల శ్యామ్, చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.అలయన్స్ క్లబ్ బృంద సభ్యులు, ఇతర ప్రముఖులు కోల అన్నారెడ్డి కి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

47 మందికి రూ.21.09 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 07 :

కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి సంబంధించి 27వ విడతలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాసీంపేట గ్రామంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21.09 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ఈ సాయం కుటుంబాలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వీవో భవనం ప్రారంభం

గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన అపూర్వ మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని (వీవో భవనం) ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించిన ఆయన గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

అనంతరం గన్నేరువరం మండలం నర్సింగపేటలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సముద్రాల రామానుజాచార్యులు, ఇన్‌చార్జి ఎంపీడీవో వేముల సురేందర్, మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్‌చారి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముసుకు ఉపేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, స్థానిక సర్పంచ్ కర్నే చంద్రయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, జువ్వాడి మన్మోహన్‌రావు, అలవాల కోటి, మాతంగి అనిల్, అంతగిరి వినయ్‌కుమార్, పరిపూర్ణచారి, సంపత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల సవరణ(సర్)లో అక్రమాలకు పాల్పడిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

టి పి సి సి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 7):

ఏఐసీసీ, టిపిసిసి పిలుపు మేరకు అచ్చంపేట పట్టణంలో బుధవారండీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ సారధ్యం లోభారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులను దెబ్బతీసే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టినా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితాలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, న్యాయం ఉండాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితాలో జరిగిన మార్పులు, ఓట్ల తొలగింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని,ఫారం-6 ప్రక్రియలోని లోపాలను తక్షణమే సరిదిద్దాలని,తొలగించిన ఓట్లను పునఃపరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని,ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని,ప్రతి ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.??న్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని ??టు హక్కుకు ఎలాంటి భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని .కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. "ఓటు హక్కు మన హక్కు -- ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మన బాధ్యత"ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ ఆశ చూపి మోసాలు

ప్రజలు అటువంటి వాటికి దూరంగా ఉండాలి.- డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(అక్టోబర్ 7):



అధిక వడ్డీ లాభాలు చూపుతూ సామాన్య ప్రజలను మోసం వరుస ఘటనలు నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట పట్టణంలో ఆందోళన కలిగిస్తున్నాయి డబ్బులు పెట్టి చివరకు అసలు సొమ్మును పోగొట్టుకుంటున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి ఈ నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిస్తున్నారు. ఇటీవల అచ్చంపేట పట్టణంలో సలీం అనే వ్యక్తి అధిక వడ్డీ ఇస్తానంటూ ప్రజల నుంచి మోసగించి దాదాపు నాలుగు కోట్లు రూపాయలు దండుకుని పరార్ కావడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించిన విషయం విధితమే బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సలీం కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. సినిమా పక్కి లో 2024 లో వివిఐ పేరుతో నిర్వహించిన సంస్థ ద్వారా పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని సామాన్య ప్రజలను కోట్ల రూపాయలు సేకరించి మోసం చేసిన ఘటన అంతకుముందు అన్విత పేరుతో భారీ మొత్తంలో డబ్బులు సేకరించి ప్లేట్ ఫిరాయించిన ఘటన కూడా అచ్చంపేట ప్రజలను తీవ్రంగా నష్టపరిచాయి ఈ వరుస ఘటనలపై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అధిక వడ్డీ కి ఆశపడి తమ కష్టార్జిత సొమ్మును ఇతరులకు అప్పగించి మోసపోతున్నారని అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ అన్నారు ప్రజలు ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అధిక వడ్డీ రాక ఆశపడి చెల్లించి చివరకు మోసపోయమంటూ బాధపడే కంటే వాటికి దూరంగా ఉండాలని అన్నారు. అధిక వడ్డీలు ఇస్తామని ఎవరైనా ఆశ చెబితే అక్కడ మోసం జరిగే అవకాశం ఉందని ప్రజలు గుర్తించాలన్నారు పూర్తిస్థాయి వివరాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా భారీ మొత్తాలను ఎవరికి ఇవ్వవద్దని సులభంగా అధిక లాభాలు వస్తాయనే మాయమాటలను నమ్మకండి అని డి.ఎస్.పి సూచించారు ప్రజలను మోసగించిన సలీం త్వరలోనే పట్టుకుంటాం అని జరిగిన పరిణామాలపై పూర్తిస్థాయి విచారణ జరుపుతామని అన్నారు కష్టపడి సంపాదించిన సొమ్మును పెట్టుబడిగా పెట్టే ముందు వ్యక్తి, సంస్థ, విశ్వాసాన్నియత, వారి లావాదేవీకు సంబంధించిన ఆధారాలు పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు

జిల్లా ఎస్పీ నరసింహ ఐపియస్.- ప్రతి పౌరుని రక్షణ, భద్రత పోలీసు బాధ్యత.

విద్యార్థులు సైబర్ వారియర్లుగా మారి సమాజాన్ని చైతన్యపరచాలి.- అవగాహన లోపం, అత్యాశతోనే సైబర్ మోసాలు.

సూర్యాపేట, అక్టోబర్ 07. మీడియా టుడే :



సూర్యాపేట జిల్లాలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రత్త దినోత్సవం లో భాగంగా సూర్యాపేట పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ మోసాల నివారణ, సైబర్ సెక్యూరిటీపై గురువారం రోజున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి పౌరుడి భద్రత, రక్షణే పోలీసుల ముఖ్య విధి అని తెలిపినారు, పౌరుల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాము అన్నారు. సమాజంలో జరిగే ఆర్థిక నేరాలు నేరాలు, దొంగతనాల్లో ప్రస్తుతం సైబర్ మోసాలే అత్యధికంగా 80 శాతం నమోదవుతున్నాయని అన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని ఆయుధంగా చేసుకున్న సైబర్ మోసగాళ్ళు సుదూర ప్రాంతాల్లో ఉండి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారు. నిరుపేదలు, పండ్లు, కూరగాయలు అమ్మేవారు, టిఫిన్ బండ్లు, చిన్నపాటి దుకాణాలు నడుపుకునే వారి పేర్లతో నకిలీ, అద్దె బ్యాంక్ ఖాతాలను తెరిచి, పెద్ద మొత్తంలో లావాదేవీల కోసం కరెంట్ ఖాతాలను కూడా కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ఒక ఆరాటంలో ఉండి బ్యాంక్ కథలు ఆపరేట్ చేస్తూ, మరో ప్రాంతంలో డబ్బులు విత్ డ్రా చేస్తుండటం వల్ల వారిని గుర్తించడం కష్టమవుతోంది. గతంలో భౌతిక దొంగతనాలకు సంబంధించి ఆధారాలు లభించేవని, కానీ ప్రస్తుత సైబర్ మోసాల్లో ఆధారాలు దొరకవని అన్నారు. ఏ బ్యాంకు అధికారులు గానీ, దర్యాప్తు/పోలీసు సంస్థలు గానీ ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు అడగరని, డిజిటల్ అరెస్ట్ చేస్తామని చెప్పే మాటలను అస్సలు నమ్మవద్దని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టేటప్పుడు లేదా అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరిపేటప్పుడు ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అవగాహన పెంచుకుని వారియర్లుగా మారాలని, తమ తల్లిదండ్రులను, సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాగింగ్ విష సంస్కృతి -- కఠిన చర్యలు తప్పవు. కళాశాలల్లో రాగింగ్ అనేది విష సంస్కృతి అని, తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తీవ్రమైన నేరమని ఎస్పీ హెచ్చరించారు. రాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కళాశాల నుండి టర్మినేట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు లక్ష్యంతో, ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రుల కలలను, గురువుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ వైద్యాధికారి వెంకట్రాములు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, మెడికల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సైలు యాదవేందర్ రెడ్డి, అజయ్ కుమార్, షీ టీమ్ ఎస్సై నీలిమ, పోలీసు కళాబృందం మరియు కళాశాల వైద్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

వేరుశనగ రైతులకు డీ-కార్టికేటర్ యంత్రం ఎంతో ఉపయోగకరం

యంత్రం పనితీరు. సామర్థ్యం, రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 7):



వేరుశనగ పంట సాగు చేసే రైతులకు పంట అనంతర ప్రక్రియలో ఇబ్బందులను తగ్గించి, శ్రమను ఆదా చేసేందుకుఅందుబాటులోకి తీసుకొచ్చిన డీకార్టికేటర్ యంత్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ గింజల నుంచి పొట్టు తొలగించే డీకార్టికేటర్ యంత్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం పరిశీలించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా యంత్రం ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, దాని పనితీరు, సామర్థ్యం, ఒకేసారి ఎంత పరిమాణంలో వేరుశనగను శుభ్రపరచి గింజలను వేరు చేయగలదు, రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారనే అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేరుశనగ కాయల నుంచి పొట్టును తొలగించి, నాణ్యమైన గింజలను వేరు చేసే ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.వేరుశనగ సాగులో పంట కోత అనంతరం గింజలను వేరు చేయడం, శుభ్రపరచడం వంటి పనులకు రైతులు గతంలో ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి వచ్చేదని, యాంత్రీకరణ ద్వారా ఈ ప్రక్రియను సులభతరం చేయవచ్చని, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల పంట అనంతర పనుల్లో శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేరుశనగ సాగు చేసే రైతులకు యంత్రం ద్వారా అందించే సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల సాగు నుంచి పంట అనంతర ప్రక్రియ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీకరణ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పెద్ద ప్రభుత్వ దవాఖాన -వైద్యం మాత్రం ఎక్కడ?

పేరుకు పెద్దది వైద్యానికి చిన్నది మన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిస్థితి.

తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి మిర్జా పజిల్ బేగ్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 07: రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరియైన వైద్యం లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు.దవాఖానా ను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ మీర్జా పజిల్ బేగ్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్,మండల నాయకులు బత్తుల సత్యం,వడ్లకొండ సత్తయ్య సమస్యలను గుర్తించారు. మన రామన్నపేట ప్రభుత్వ దవాఖాన లో దాదాపుగా 20 రోజులు నుండి వైద్య పరీక్షలు నిర్వహించడం లేదని మందులు ఇంజక్షన్లు గాయాలకు ఉపయోగించే ఆయింట్ మెంట్లు సైతం అందుబాటులో లేవని తెలిపారు.బుధవారం రోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు, డిఎంహెచ్ఓ కి వినతి పత్రం అందజేసి వెంటనే దవఖానలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల తరపున పోరాటం చేపడుతామని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు.

కూరెళ్లలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కూరెళ్ళ మత్స్యగిరి మాదిగ అధ్యక్షతన కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులను బుధవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.గ్రామ శాఖ అధ్యక్షులుగా నార్కట్ పల్లి రమేష్,ఉపధ్యక్షులుగా ఉప్పల నాగరాజు,జోగు కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము సురేష్,కార్యదర్శిగా కూరెళ్ళ లక్ష్మణ్,కోశాధికారిగా కొమ్ము కుమార్,గ్రామ శాఖ గౌరవ సలహాదారుగా కూరెళ్ళ మత్స్యగిరి,గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడిగా నార్కట్ పల్లి సోమయ్య,సహాయ కార్యదర్శులుగా నార్కట్ పల్లి రాంబాబు,కూరెళ్ళ నర్సింహ,గౌరవ సలహాదారులుగా నార్కట్ పల్లి అగయ్య,నార్కట్ పల్లి పాపయ్య, జోగు సాయిలు,సభ్యులుగా కూరెళ్ళ బిక్షమయ్య,కూరెళ్ళ ఉప్పలయ్య, ఎల్లంకి పాండు, నార్కట్ పల్లి మత్స్యగిరి,ఈ కమిటీ పూర్తి సలహాదారులు జిల్లా యువసేన అధ్యక్షుడు ఉప్పల నర్సింహ మాదిగ సమక్షంలో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగినది.

కాటేపల్లి వద్ద కారు, బొలెరో ఢీ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి బ్రిడ్జి వద్ద బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కాటేపల్లి నుంచి వస్తున్న కారు, ఆత్మకూరు(ఎం) వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు ధ్వంసం కాగా, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కారును ఆత్మకూరు(ఎం)కు చెందిన మజ్జిగ నరేష్ నడుపుతుండగా, బొలెరోను సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కృష్ణారెడ్డిపేటకు చెందిన ఎండీ సమద్ ఖురేషీ నడుపుతున్నట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బెల్టుల పంపిణీ



లిచిలుకూరు, అక్టోబర్ 07 మీడియా టుడే

విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహకరించాల్సిన అవసరం ఉందని కొండాపురం గ్రామ సర్పంచ్ బాబు అన్నారు. కొండాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బెల్టులను సర్పంచ్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన పాఠశాల సామగ్రిని అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరవుతూ, చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తమవంతు సహకారం అందించాలని కోరారు.విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బెల్టులు అందడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల అవసరాల విషయంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురగాని లింగయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెర్రిపోతులగూడెంలో ఉచిత కంటి పరీక్షలు

లిచిలుకూరు, అక్టోబర్ 07 మీడియా టుడే



గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో జెర్రిపోతులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు సమస్యలు, ఇతర కంటి సంబంధిత ఇబ్బందులను పరీక్షించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ లలిత రమేశ్ మాట్లాడుతూ ప్రజలు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్ నిర్మల,లయన్స్ క్లబ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్లే

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

సమాజంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ఉన్నతమైన స్థానం ఉపాధ్యాయులదేనని, వారు అందించే విద్యాబుద్ధులే విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో తెలంగాణ రిక్గ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆచార్య దేవోభవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులకు 'ఆచార్య దేవోభవ' పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, నైతిక విలువలే తనను నేడు ఎమ్మెల్యే స్థాయికి చేర్చాయని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎలాంటి స్వార్థం ఉండదని, సొంత పిల్లలకంటే ఎక్కువగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తారని కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది లోకానికి వెలుగునిచ్చేది గురువులేనని అన్నారు. ఒక విద్యార్థి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా సంతోషపడేది గురువులేనని తెలిపారు.టీచర్ల గౌరవార్థం టీచర్ ఏతీ.' హోదా విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా. వైద్యులకు పేరు ముందు 'డాక్టర్(ణతీ.)' అని ఎలాగైతే గుర్తింపు ఉంటుందో, అదే తరహాలో ఉపాధ్యాయులకు కూడా పేరు ముందు 'టీచర్(ఏతీ.)' అనే హోదా కల్పించే విధానాన్ని కర్ణాటకలో అమలు చేశారని, ఇదే తరహా గౌరవాన్ని తెలంగాణలోని ఉపాధ్యాయులకు కూడా అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అక్టోబర్ 12 13 తేదీల్లో ట్రాన్స్ - కో కార్యాలయాల ముందు ధర్నాలు: సిపిఎం పిలుపు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

విద్యుత్ ట్రాన్స్ కో కార్యాలయాల ముందు అక్టోబరు12,13తేదీల్లో కరెంటు కోతలపై ధర్నా నిర్వహించాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపునిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఒకవైపు మరోవైపు కరెంటు పోతలతో రైతాంగం సతమతమవుతున్న ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదని రోజుకు ఆరు నుండి ఏడు గంటల కన్నా వ్యవసాయానికి కరెంటు సరఫరా కావడం లేదని దీనితో వేల ఎకరాల పంట ఎండిపోయి రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడ్డారని అదేవిధంగా ప్రతి పంట మరింత నష్టదాయకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో రైతాంగం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళక తీవ్రంగా నష్టపోతున్నారని వారు అన్నారు.ప్రభుత్వం చెప్పే మాటలకు చేస్తున్న చేతలకు పొంతన లేకుండా పోయిందని క్రమేపీ ప్రభుత్వం యెడల రైతాంగంలో వ్యతిరేకత మొదలైందని వారు అన్నారు కరెంటు కోతల నివారణకు చర్యలు చేపట్టాలని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నాణ్యమైన విద్యుత్తును అందించాలని ఈనెల 12 13 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని ట్రాన్స్ కో ఏఈ ఏడి కార్యాలయాల ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాల నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు జల్లెల పెంటయ్య బూరుగు కృష్ణారెడ్డి గుంటోజు శ్రీనివాసాచారి జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి మాయ కృష్ణ బొల్లు యాదగిరి మద్దెల రాజయ్య ఎండి పాష బొడ్డుపల్లి వెంకటేష్ గుండు వెంకటనర్సు



గంగదేవి సైదులు దోడ యాదిరెడ్డి మద్దేపూరం రాజు బోలగాని జయరాములు అవ్వారు రామేశ్వరి రాచకొండ రాములమ్మ ఎంఎ ఇక్బాల్ వసం ఉపేందర్ గడ్డం వెంకటేష్ రాగీరు కిష్టయ్య కోట రామచంద్రారెడ్డి గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి



మిర్యాలగూడ, అక్టోబర్ 7 (మీడియా టుడే):

తెలియని వ్యక్తుల నుండి వచ్చే సందేశాలు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని మిర్యాలగూడ వన్ టౌన్ సబ్ ఇనస్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. కెవిన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాల ప్రభావం, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, బ్యాంకింగ్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటిపి, ఏటీఎం పిన్ పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలియజేయకూడదని, అనుమానాస్పద లింకులను తెరువవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే సంబంధిత అధికారులకు 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లిగిరెడ్డి భీమార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమానంతరం సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, రవీందర్, లింగరాజు, పోలీస్ అధికారులు శ్రీనివాస్, సైదులు, ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన పదవ తరగతి 2008--09 బ్యాచ్ మిత్రులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు7/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన దిగోజు నాగరాజు ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందినారు. నాగరాజు కుటుంబానికి వారి ఆత్మీయ మిత్రులు,పదవ తరగతి 2008--09 బ్యాచ్‌కు చెందిన మిత్రులందరూ కలిసి తమ వంతు సహాయంగా ఆర్థిక చేయూతను అందించారు. నాగరాజు కుటుంబం ఈ క్లిష్ట సమయంలో కొంతైనా ధైర్యంగా ముందుకు సాగేందుకు తమ మిత్రత్వానికి ప్రతీకగా ఈ సహాయాన్ని అందించడం జరిగింది. ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడం, మానవత్వాన్ని చాటుకోవడం మన స్నేహబంధానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ఎస్. మహేష్, వి. చంద్రశేఖర్, ఏ. నరేష్, బి. లక్ష్మారెడ్డి తదితర పదవ తరగతి 2008--09 బ్యాచ్ మిత్రులు పాల్గొని, నాగరాజు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.

ఓటు చోరీ కీలక సూత్రధారి జ్ఞానేష్ కుమార్ దిగిపోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

రామన్నపేటలో డివైఎఫ్ఐ నిరసన కార్యక్రమం

డివైఎఫ్ఐ నాయకులతోపోలీస్ వాగ్వాదం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 07:రామన్నపేట,ప్రతినిధి

బుధవారం రోజు డివైఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని సంచలనంగా మారిన ఓటు చోరీ అనే అంశం మీద దేశమే అట్టుడికి పోతున్న సందర్భంలో వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ప్రధాన ఎన్నికల కమిషన్ సిఈసి జ్ఞానేష్ కుమార్ ఒంటెద్దు పోకడతోటి దేశంలోనే మూడున్నర కోట్ల ఓట్లను చోరీ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహేళన చేసే విధంగా చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జ్ఞానేష్ కుమార్ మాత్రమే దేశంలో గాని రాష్ట్రంలో గాని పొట్ట తిప్పల కోసం చిన్న చిన్న దొంగతనాలు చేసినటువంటి సామాన్య ప్రజలను తీవ్ర స్థాయిలో ఇబ్బందుల గురి చేసి జైలులో నిర్బంధిస్తున్న తరుణంలో మరి జ్ఞానేశ్వర్ బయట ఎందుకు ఉండాలో కేంద్ర ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు ఓటు చోరీ చేసి ప్రశాంతంగా రూములలో సేదా తీరుతున్న జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేసి జైల్లో పెట్టాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాము ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ యొక్క అందదండలతోటి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.అదేవిధంగా బెంగాల్ రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తీసేసి నకిలి ప్రభుత్వం ఏర్పాటు అయింది అని కూడా అన్నారు నకిలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని విధాలుగా సహకరించిన జ్ఞానేష్ కుమార్ ని తక్షణమే భర్తరఫ్ చేసే వరకు మా పోరాటాలు ఉదృతంగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వాన్ని జ్ఞానేశ్ కుమార్ ను హెచ్చరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రామన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు మెట్టు శ్రవణ్ కుమార్,శానకొండ రామచంద్రం,మండల కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్,నాగటి రవి, జేల్లాల మల్లేశం, ఆవనగంటి మహేష్,గట్టు మహేష్,మచ్చ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ రంగంలో అపార అవకాశాలు: డాక్టర్ కిరణ్ కుమార్

- హోలీ మేరీ కళాశాలలో 'ఫ్యూచర్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు

డిజిటల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక నైపుణ్యాలు అవసరం



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (పన్నాల వివేకానంద రెడ్డి)అక్టోబర్ 7:

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ రంగానికి అపారమైన అవకాశాలు, విపరీతమైన డిమాండ్ ఉన్నాయని బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ ఏవీపీ డాక్టర్ కిరణ్ కుమార్ ధరణికోట పేర్కొన్నారు. కీసర మండలం భోగారం గ్రామంలోని హోలీ మేరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల క్యాంపస్‌లో 'ఫ్యూచర్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ అపర్చునిటీస్' అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, సంస్థ ఛైర్మన్ డాక్టర్ అరిమండ సిద్ధార్థరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,.. బ్యాంకింగ్, ఫైనాన్స్, డిజిటల్ పేమెంట్స్, హెల్త్‌కేర్, విద్య, ఈ-కామర్స్, ఐటీ సేవలు, రక్షణ, టెలికాం వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ నిపుణుల అవసరం నిరంతరం పెరుగుతోందన్నారు. డేటా చోరీ, ఫిషింగ్, మాల్వేర్ దాడులు, ఆన్‌లైన్ మోసాలు నేటి సమాజానికి ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు.నూతన సాంకేతికతలతోనే రక్షణ: ఈ తరహా సైబర్ సవాళ్లను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, కోడింగ్, బ్లాక్‌చైన్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ ఎస్ఓసీ మేనేజర్ సి.ఆర్. సునీల్ కుమార్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ,.. విద్యార్థులు పాఠ్య ప్రణాళికతో పాటు సైబర్ సెక్యూరిటీలోని వినూత్న విభాగాలు, ప్రాక్టికల్ అంశాలను నేర్చుకుని ఉన్నతమైన కెరీర్ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఐటీఎస్ సీఆర్ఓ ఎస్. శాంసన్ సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హారమైసమ్మ ఆలయం వద్ద ఘనంగా సంకల్ప్ అభియాన్ జ్యోతి ర్యాలీ

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 07 న్యూస్

రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ రాజభూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం హారమైసమ్మ టెంపుల్ వద్ద సంకల్ప్ అభియాన్ జ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ తెలంగాణ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి మిత్రులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి జ్యోతి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ లక్ష్యాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓమేగా డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 07:



హబ్సిగూడలోని ఓమేగా డిగ్రీ కళాశాల విద్యార్థులకు నాచారం పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు జరిగిన కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఉద్యోగాల పేరుతో మోసాలు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాచారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సీఐ కె. ధనుంజయ, సీఐ దుర్గారావు, ఎస్ఐ కె. విజయ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై వివరించారు.

రామపురం ప్రాథమిక పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు

చిలుకూరు అక్టోబర్ 07 మీడియా టుడే



ఉత్తంకుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఉన్నటువంటి షేక్ షరీఫ్ తన కుమార్తె అయినా షేక్ షాజియా యొక్క మొదటి పుట్టినరోజు వేడుకలను రామాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించాడు తన కుమార్తెను ప్రభుత్వ అంగన్వాడిలో అడ్మిషన్ చేయించి ఆ పాఠశాల పిల్లలందరితో పుట్టినరోజు వేడుకలు జరిపించి పిల్లలందరికీ తిథి భోజనం ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేయించడం జరిగింది చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు షాజియా తల్లిదండ్రులైన షరీఫ్ షబానా తెలియపరిచారు ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండలం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ హస్నా, మాజీ వార్డ్ మెంబర్ శైరాబి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, అంగనవాడి టీచర్ జ్యోతి, పలువురు టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

జ్ఞానేష్ కుమార్ అవలంబిస్తున్న దొరనికి భారి నిరసన

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 07:రామన్నపేట,ప్రతినిధి



భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ అవలంబిస్తున్న ధోరణిని నిరసిస్తూ రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టి, జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే జ్ఞానేష్ కుమార్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తూ దేశంలో దాదాపు 14 కోట్ల ఓట్లను ఎలాంటి అభ్యంతరాలు లేకుండా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ అక్రమ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ వారి ఆదేశాల మేరకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టుతున్నామని అన్నారు. తక్షణమే కేంద్రప్రభుత్వం స్పందించి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్ట్ చేయాలని లేనిచో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, మండల ఉపాధ్యక్షులు కేస సాయి,పట్టణ అధ్యక్షులు జవ్వాజి శ్రీకాంత్, కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల పరుశురాం, ఇస్కిల్లా గ్రామ శాఖ అధ్యక్షులు బందెల వినయ్,పట్టణ కార్యదర్శి కామిటికారి సాయి వెంకట్,సుర్వి మత్స్యగిరి, సుర్వి రాకేష్, పాషా, సింగరాయబోయిన అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఎంఈఓ తంగెళ్ల సురేందర్ రెడ్డికి అరుదైన గౌరవం

యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక


యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 07: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండల విద్యాశాఖాధికారి(ఎం ఈ ఓ) గా విధులు నిర్వహిస్తూ,విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమన్వయంతో నిత్యం కృషి చేస్తూ రామన్నపేట మండలానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న తంగెళ్ల సురేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. నిత్య కృషీశీలి, కార్యదీక్షాపరులు,నిత్య చైతన్యశీలిగా పేరుగాంచిన సురేందర్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని, మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని ఎంపీపీ.ఎస్. కొమ్మాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు కొత్త కోటేశ్వర్,ఎం. ఉదయశ్రీ, జి.ఆనంద్, జి. వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా కూకట్‌పల్లిలో పార్టీ శ్రేణుల సమావేశం



కూకట్ పల్లి, అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):
రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలను పాటిస్తూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐతో పాటు వివిధ అనుబంధ విభాగాల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమావేశానికి హాజరై తనకు మద్దతు తెలిపిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరి సూచనలు, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే ఎన్నికల సమయంలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలమని ఆయన అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అందరి సహకారం కోరుతున్నానని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

గర్భిణీలకు బలవర్ధకమైన ఆహారం అందించాలి



ఖమ్మం మీడియా టుడే అక్టోబర్ 7 ;
ఖమ్మం రూరల్ ప్రాజెక్టులోనే ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నాయుడు పేట 3వ వార్డు అంగన్వాడి కేంద్రం 1,2, 3లలో పోషణ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ సత్యవతి గారుసిడిపిఓ కమల ప్రియ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు గుడ్లు మరియు పప్పు దినుసులు , ఆకుకూరలు,పాలు, పాల పదార్థాలు,గర్భిణీలకు బాలింతలకు 6 సంవత్సరాల లోపు పి ల్లలకి ప్రతి రోజు ఆహారంలోగుడ్డు పాలు పప్పులు కూరగాయలు ఆకుకూరలు చిరుదాన్యాలుపెట్టాలని తెలియపరచడం జరిగిందికూరగాయలు, ఆకుకూరలు కడిగిన తరవాతనే కోసి వండుకోవాలనిఅన్నం వండేటప్పుడు గంజి వార్చ కూడదు తెల్ల బియ్యం . పంచదార ఉప్పు, మొదలగునవి తక్కువగా వాడాలని1000 రోజుల ప్రాముఖ్యత మరియుఅంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతంలో పోషక పదార్థాలు ఉంటది కాబట్టి 7-3 సంవత్సరాలపిల్లలకి బాలామృతం తినిపించాలని తెలియపరచినారుగర్భిణీలు బాలింతలు ఆరు సంవత్సరాలపిల్లలకి ప్రతిరోజు రకరకాల ఆహార పదార్థాలు పెడుతూ వారి వయస్సుకు తగ్గట్టు ఎత్తు బరువు పెరిగేటట్టు చూసుకోగలరుపిల్లలకు పోన్లు ఇవ్వడం వలన పిల్లల యొక్క నరాలు వీక్ అవుతాయి. ఇతర పిల్లలతో కలసి ఆడుకోడానికి ఆసక్తి చూపరు కాబట్టి పిల్లలకి పోన్లు ఇవ్వవద్దు అని తెలియపరచారుజంక్ పుడ్పు పిల్లలకు పెట్టవద్దనిఅంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ భోజనం ప్రతి ఒక్క గర్భిణీ బాలింత తీసుకోవాలని తెలియపరిచినారుపోషణ మాసం ప్రతిజ్ఞ చేయించనైననదిఈ కార్యక్రమంలో సూపర్వైజర్మాలతి కుమారి , మానవ హక్కుల జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అంజమ్మ అంగన్వాడీ టీచర్లు విజయ లక్ష్మి, .సరోజిని, సరితా బాయి . ఆయా శైలజఆశా కార్యకర్తలు , సుజాత పుల్లమ్మ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుదా రాణిఆర్.పి వెంకటలక్ష్మి, స్వరూపతదితరులు పాల్గొన్నారు

వృద్ధురాలి మెడలో బంగారు చైన్ స్నాచింగ్

- పోచమ్మ ఆలయం--శివాలయం మార్గంలో ఘటన

- నిందితుల కోసం సీసీటీవీ ఫుటేజీ పరిశీలన

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 7:
ఉప్పల్ కళ్యాణ్‌పురిలో వృద్ధురాలి మెడలోని బంగారు మంగళసూత్రం చైన్‌ను బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు లాక్కెళ్లారు. బుధవారం ఉదయం భర్తతో కలిసి వాకింగ్‌కు వెళ్లిన మంగయ్యార్ కరాసి (75), పోచమ్మ ఆలయం నుంచి శివాలయం వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. సుమారు 2 తులాల బంగారం అపహరణకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. బైక్‌పై వచ్చిన ఇద్దరి ఆచూకీ కోసం దర్యాప్తు కొనసాగుతోంది.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేవరకు పోరాటం ఆగదు

టైరు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయండి

రాష్ట్ర నేత వాసిరెడ్డి భాస్కరరావు





మీడియా టుడే ఖమ్మం (అర్బన్)
ఖమ్మం నగరం : ఈ నెల 9వ తారీఖున ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలు ఉన్నాయన్న సంగతి తెలిసినదే. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు .. ఈనెల 9వ తారీఖున జరగబోయే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ... టిఎన్టియుసి అనుబంధ సంఘమైన కార్మిక పరిషత్తు కార్మికులకై పోరాటం నిరంతరం చేసేందుకు మా పూర్తి మద్దతుగా రీజనల్ ఓటు మరియు రాష్ట్ర ఓటు రెండూ టైరు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల ఓటర్లను పత్రికా ముఖంగా ఓటర్లను అభ్యర్థించినట్లు తెలియజేశారు.

పాలమూరు టు ప్రజాభవన్ పాదయాత్రను విజయవంతం చేయాలి

-ఈ నెల 10న జర్నలిస్టుల పాదయాత్ర ప్రారంభం.

-ఉమ్మడి జిల్లాల నుంచి తరలిరానున్న జర్నలిస్టులు.

-టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్ పిలుపు.



మహబూబ్ నగర్, అక్టోబర్07 (మీడియా టుడే ప్రతినిధి)
గత30 సంవత్సరాలుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల లేకపోవడం బాధాకరమని, పట్టాలు ఉన్నా, నిర్మాణంలో ఉన్న ఇళ్లు ఉన్నా కూడా ఏళ్ల తరబడి ఇళ్ల పంపిణీ చేయకపోవడం చాలా బాధాకరమని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకవైపు ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పడం తప్ప జర్నలిస్టులకు ఇళ్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనేక మంది జర్నలిస్టులు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని, ఇళ్లు లేకుండానే కొంతమంది జర్నలిస్టులు మరణించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఒక్క ఇంటిని కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు, ఆందోళనలు చేసినా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు నేటికీ సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జర్నలిస్టుల పట్టాలకు ఇళ్లు పంపిణీ చేయకుండా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. జర్నలిస్టులపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 10న పాలమూరు టు ప్రజాభవన్ వరకు జర్నలిస్టుల పాదయాత్రకు పిలుపు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి తరలిరానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ఏదులాపురం కాంగ్రెస్ లీడర్ సురేష్ నాయక్

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : ఏదులాపురం మున్సిపాలిటీ 31వ వార్డులో మానవతా దృక్పథంతో సహాయం
ఏదులాపురం మున్సిపాలిటీ 31వ వార్డుకు చెందిన వేర్పుల వీరభద్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నెకంటి నరసింహారావు ప్రత్యేక చొరవతో, మృతుని కుటుంబానికి అండగా నిలిచే ఉద్దేశంతో సహాయం అందించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (శీనన్న) గారి స్ఫూర్తితో, మానవతా దృక్పథంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 50 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. కష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించిన నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం: మహాసభ అధ్యక్షుడు గంప చంద్రమోహన్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7



హైదరాబాద్,రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజికవర్గం తమ రాజకీయ, సామాజిక హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు గంప చంద్రమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడ లోని మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ (2026--2029) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టెల సుభాష్ ను నియమిస్తూ ఆయనకు గంప చంద్రమోహన్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం గంప చంద్రమోహన్ మాట్లాడుతూ.. రాజ్యాధికార దిశగా అడుగులు వేసినప్పుడే సమాజంలో ఆశించిన మార్పులు, పురోగతి సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం మరియు వాటా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు మున్నూరు కాపు సంఘాలను బలోపేతం చేయాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మున్నూరు కాపు యువత ముందు వరుసలో నిలవాలని పిలుపునిచ్చారు. యువతకు మహాసభ తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో మున్నూరు కాపు ఐక్యతా సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సుభాష్ కు ఉన్న సుదీర్ఘ అనుభవం, సేవా దృక్పథం మహాసభ బలోపేతానికి ఎంతో ఉపయోగపడతాయని గంప చంద్రమోహన్ ఆకాంక్షించారు. అనంతరం కట్టెల సుభాష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కార్యవర్గంలో స్థానం కల్పించిన మహాసభ అధ్యక్షుడికి, కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సమాజ ఐక్యత, ప్రగతి, సంక్షేమం కోసం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర నాయకులు కొండూరు వినోద్ కుమార్, గడేకర్ల సత్యనారాయణ, ఆవుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

28న జర్నలిస్టుల 'ఛలో ఢిల్లీ'

- జంతర్ మంతర్ వద్ద ఒక రోజు నిరసన ధర్నా

- జర్నలిస్టుల రక్షణ చట్టం, రైల్వే పాసుల పునరుద్ధరణకు డిమాండ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7

హైదరాబాద్,జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28వ తేదీన "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని నిర్వహిసు న్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ (ఐజెజీఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తెలిపారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (×ఖీఐజె) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఈ ఒక రోజు ధర్నాలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి వందలాది మంది జర్నలిస్టులు పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, విలేకరులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు వివరించారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లు:రక్షణ చట్టం: దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలను అరికట్టడానికి పార్లమెంట్‌లో ప్రత్యేక జర్నలిస్టుల రక్షణ చట్టం చేయాలి. పెన్షన్ విధానం: సీనియర్ జర్నలిస్టుల భద్రత కోసం జాతీయ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. మీడియా కమిషన్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. రైల్వే పాసులు: రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలి. జర్నలిస్టుల దీర్ఘకాలిక డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన ఈ "ఛలో ఢిల్లీ" కార్యక్రమాన్ని జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7



హైదరాబాద్,గుంతపల్లిలోని అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'నెక్సోరా --2К26' పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ వ్యవస్థాపక ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎం. శ్రీనివాసరావు హాజరై విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత పెరుగుతోందని, నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. ప్రియాంక విద్యార్థులు కళాశాలలోని విద్యా, సాంకేతిక వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎ. రామకృష్ణ ప్రసాద్, శ్రీమతి శ్రీదేవి సిరా, ప్రొఫెసర్ కె. శాంతిశ్రీ, సిస్టర్ మీనాక్షి తదితరులు పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలపై సూచనలు చేశారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సంగీత, నృత్య ప్రదర్శనలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, సీనియర్ విద్యార్థులు, నూతన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుందరగిరి గడ్డపై జానపద జాతర!

- కోలాహలంగా 'కనకవ్వ' బతుకమ్మ పాట చిత్రీకరణ

- గాయని కనకవ్వ, 'జబర్దస్త్' యోధ సందడితో గ్రామంలో పండుగ వాతావరణం

చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 07



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం బుధవారం పండుగ శోభతో పరవశించి పోయింది. ప్రముఖ తెలంగాణ జానపద గాయని కనకవ్వ గ్రామానికి విచ్చేయడంతో ఊరంతా ఉత్సాహభరితంగా మారింది. రాబోయే పండుగను పురస్కరించుకుని రూపొందిస్తున్న శ్రీ ఫిల్మ్ మ్యూజిక్ ప్రెజెంటేషన్ లో 'బతుకమ్మ 2026' ప్రత్యేక జానపద గీతం వీడియో చిత్రీకరణ సుందరగిరిలోని ప్రకృతి రమణీయ ప్రాంతాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పాటలో కనుకవ్వకు తోడుగా 'జబర్దస్త్' ఫేమ్ నటి యోధ నటించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా సాగిన ఈ చిత్రీకరణలో గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఆడారు. కనకవ్వ, యోధల సందడితో గ్రామంలో ముందస్తు పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.

కళాకారులకు ఘన స్వాగతం

గ్రామానికి విచ్చేసిన కళాకారులకు సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి, గ్రామ ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలికారు. షూటింగ్ నిర్విఘ్నంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పంచాయతీ తరఫున సమకూర్చారు. సుందరగిరి వంటి గ్రామంలో ఇటువంటి పెద్ద ప్రాజెక్ట్ షూటింగ్ జరగడం ఊరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందని, గ్రామ ప్రతిష్టను పెంచిందని ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. కనకవ్వను, చిత్రీకరణను ప్రత్యక్షంగా తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

అలరించనున్న బతుకమ్మ పాట

'శ్రీ ఫిల్మ్ మ్యూజిక్' సమర్పణలో రూపుదిద్దుకుంటున్న ఈ పాటను బాషం పోచవ్వ, ఎ. నాగేశ్వరమ్మ నిర్మించగా, ఎ. అశోక్ సహ నిర్మాతగా వ్యవహరించారు. దర్శకత్వం, ఛాయాగ్రహణం (డిఓపి), కూర్పు (ఎడిటింగ్) బాధ్యతలను అరుణ్ కొలుగూరి నిర్వహించారు. పాలోజీ గంగాచారి సాహిత్యం అందించగా, వెంకట్ అజ్మీర్ సంగీతాన్ని సమకూర్చారు. సన్ని గణేష్ నృత్య దర్శకత్వం వహించారు. అంజి,చిరంజీవి,రవి నటించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి,రిటైర్ టీచర్ చికోటి రమణయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సహకారం అందించిన గ్రామస్థులు ఆవుల శ్రీనివాస్, బొల్లబత్తిని మహేష్, బరిగెల మహేందర్, రెడ్డి శ్రీనివాస్, నల్లగొని సురేష్,మహిళ సంఘం విఓఎ లు ఎనగందుల లత,తాళ్ళపల్లి వసంత తదితరులు ఉన్నారు.

యువత పై డ్రగ్స్ ప్రభావం లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7



చిగురుమామిడి మండల కేంద్రంలోని పల్లె పల్లె ప్రోగ్రాం పొన్నమన్న మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పర్యటనలో చిన్న ముల్కనూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో తొటు రాజు నిర్మాతగా మడుపు శ్రీనివాస్ దర్శకత్వంలో యువత పై డ్రగ్స్ ప్రభావం మరియు వాటి నిర్మూలన మీద చిత్రీకరించిన లఘు చిత్రం ఒక్క అడుగు మరియు తెలంగాణ లో బతుకమ్మ సంస్కృతి గూర్చి తెలిపే బతుకమ్మ తల్లి చిత్రాల పోస్టర్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్మాత నటులు తొటు రాజు దర్శకులు మడుపు శ్రీనివాస్ రోషన్ రజాక్ అజయ్ మహేందర్ దేవేందర్ రెడ్డి బోడిగే రాజు పిట్టల రమేష్ జాల రాములు మొదలగునటులు కొండాపూర్ సర్పంచ్ మార్క రాజకుమార్ ఉప సర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు చిత్ర బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు.

యువత పై డ్రగ్స్ ప్రభావం లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 07



మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పర్యటనలో చిన్న ముల్కనూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో తొటు రాజు నిర్మాతగా మడుపు శ్రీనివాస్ దర్శకత్వంలో యువత పై డ్రగ్స్ ప్రభావం మరియు వాటి నిర్మూలన మీద చిత్రీకరించిన లఘు చిత్రం ఒక్క అడుగు మరియు తెలంగాణ లో బతుకమ్మ సంస్కృతి గూర్చి తెలిపే బతుకమ్మ తల్లి చిత్రాల పోస్టర్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్మాత నటులు తొటు రాజు దర్శకులు మడుపు శ్రీనివాస్ రోషన్ రజాక్ అజయ్ మహేందర్ దేవేందర్ రెడ్డి బోడిగే రాజు పిట్టల రమేష్ జాల రాములు మొదలగునటులు సర్పంచుల పోరం మండల అధ్యక్షులు కొండాపూర్ సర్పంచ్ మార్క రాజకుమార్ ఉప సర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు చిత్ర బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు

ఫ్యాక్స్ చైర్మన్ కు ఘన సన్మానం



జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 7

జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలగూరి దామోదర్ రావు ను పలువురు న్యాయవాదులు జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రజాస్వామ్య యువ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుడికందుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్ రావు కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి పి బిట్ల నర్సయ్య, బొల్లె రాజన్న, అల్లే పురుషోత్తం, కంచి సురేష్, దుర్గయ్య భూమయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

TGSRTC యూనియన్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ సందడి

సీబీఎస్ బస్టాండ్‌లో TWU--INTUC ఆధ్వర్యంలో ప్రచార సభ

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 07 న్యూస్



ఎ+ూ=ఇజ యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా సీబీఎస్ (జడీూ) బస్టాండ్‌లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (ఎజెఖ--×చీఖజ) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇాజజ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రతతో పాటు సంస్థ అభివృద్ధి కోసం యూనియన్ పనిచేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎజెఖ--×చీఖజకు మద్దతు ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులను కోరారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో ఎజెఖ--×చీఖజ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక రచయితల సంఘము జిల్లా అధ్యక్షులు గా ఇమ్మడిరాంబాబు

తొర్రూరు,అక్టోబర్ 07 (మీడియా టుడే)




మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణానికి చెందిన రచయిత కవి ఇమ్మడి రాంబాబు ను తెలంగాణ సామాజిక రచయిత ల సంగం జిల్లా ప్రెసిడెంట్ గా నియమించిన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సతీష్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సమస్యలు మీద రచనలు చేస్తూ పలు పత్రికలకు వ్యాసాలు,వచన కవితలు,గేయాలు రాయడం సామాజిక సంస్కృతిక సాహిత్య కార్యక్రమాలు చేపట్టడంలో లో వారు దిట్ట అన్నారు. గత కొన్ని ఏళ్లు గా సాహిత్య సేవ తో పాటు కవులను ప్రోత్సహిస్తున్నందుకు జిల్లాలో మరిన్ని సాయి చేసే వాళ్ళు చేయాలని అభిలాషిస్తూ ఈ నియామకం చేసినట్లు చెప్పారు సమాజానికి మార్గ దర్శకులు రచయిత లు అని ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కలయిక ఆని అన్నారు.సామాజిక అంశాల మీద రచయిత లు రచనలు చేయాలని అన్నారు.తనను జిల్లా ప్రెసిడెంట్ గా నియా మకం చేసిన సతీష్ రెడ్డి కీ రాంబాబు కృతజ్ఞతలు తెలుపుతూ తొర్రూర్ డివిజన్ తో పాటు జిల్లాలో మరిన్ని సాహిత్య సేవలు చేస్తానని రాంబాబు తెలిపారు.

ఉప్పల్‌లో జివి మాల్ గ్రాండ్ ఓపెనింగ్

- భాగ్యశ్రీ బోర్సే చేతుల మీదుగా ప్రారంభం

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 7:

ఉప్పల్ శాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జివి మాల్ గ్రాండ్ ఓపెనింగ్ బుధవారం ఘనంగా జరిగింది. సినీ నటి భాగ్యశ్రీ బోర్సే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు కొత్త షాపింగ్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ నిర్వాహకులు, వ్యాపార ప్రముఖులు, స్థానిక ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. భాగ్యశ్రీ బోర్సే హాజరుతో కార్యక్రమం సందడిగా సాగింది.

నీటిని పొదుపుగా వాడుదాం.. కరువును ఎదుర్కొందాం

సమన్వయంతో పనిచేసి సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

-- మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు -సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన సర్పంచులపై అసంతృప్తి




కొడిపల్లి, అక్టోబర్ 7 (మీడియా టుడే

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్‌లో కరువు పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు.బుధవారం కొడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పనుల పురోగతిని సభకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ కొడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధనా విధానం, క్రమశిక్షణ సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులపై ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఎంఈఓ బాలరాజు స్పందించి వెంటనే విచారణ చేపట్టి, పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యుత్, సాగునీరు, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, విద్య, వైద్యం, ధాన్యం కొనుగోలు, ఎదీ-+ =ూవీ-+ పనులు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు సమస్యలపై అధికారులు, సర్పంచులు విస్తృతంగా చర్చించారు.గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖల అధికారులు హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు పరస్పర సహకారంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి సురేష్ బాబు సూచించారు. అదేవిధంగా మండల స్థాయి సర్వసభ్య సమావేశాలకు సర్పంచులు తప్పనిసరిగా హాజరై తమ గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశానికి కొందరు సర్పంచులు గైర్హాజరు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో =ూూ డీఈ శ్రీనివాస్, ఎంఈఓ బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ జహీర్, ఏఈ సాయి కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఏఈ మారుతి, ఐకేపీ సీసీ ఉమాశంకర్ శర్మతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు చంద్రం కృష్ణ గౌడ్, పట్లోరి శ్రీనివాస్, బోయిని వీరయ్య, తిరుపతిరెడ్డి, రవి యాదవ్, ప్రవీణ్ రెడ్డి కుమార్, యశోద బాలకృష్ణ, కుమ్మరి శివలీల సతీశ్, సంధ్య పృథ్వి నాయక్, శేకులు యాదవ్, సత్యం గౌడ్, రాజు నాయక్, రమేష్ నాయక్, కుద్బుద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా ఘనంగా సేవా జ్యోతి యాత్ర

వికసిత్ భారత్--2047 సాధనకు సంకల్పంతో హుస్నాబాద్ నుంచి సిద్ధిపేట వరకు కొనసాగిన బైక్ ర్యాలీ



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్ధిపేట జిల్లా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా, వికసిత్ భారత్--2047 సాధనకు సంకల్పంగా నిర్వహిస్తున్న పీఎం సేవా సంకల్ప అభియాన్లో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి సేవా జ్యోతి యాత్రను ఘనంగా నిర్వహించారుహుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సేవా జ్యోతి పోగ్రాం బాద్యులు బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు సహచర బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సేవా జ్యోతి బైక్ ర్యాలీని ప్రారంభించారుఅనంతరం సేవా జ్యోతి బైక్ ర్యాలీకి కోహెడ క్రాసింగ్ వద్ద బీజేపీ మండలశాఖ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. బస్వాపూర్ గ్రామంలో స్థానిక బీజేపీ నాయకులు ర్యాలీకి స్వాగతం పలికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడి నుంచి సేవా జ్యోతి ర్యాలీ సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్ వరకు కొనసాగింది.కొండ భూదేవి గార్డెన్‌లో బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ గారి అధ్యక్షతన సేవా జ్యోతి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ గారు ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వర్చువల్‌గా ప్రసంగించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం కొండ భూదేవి గార్డెన్ నుంచి వేంకటేశ్వర టెంపుల్ వరకు సేవా జ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీతో పాటు పార్టీ శ్రేణుల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.హుస్నాబాద్ పట్టణం నుంచి నిర్వహించిన సేవా జ్యోతి ర్యాలీలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ ఖమ్మం వేంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్, రాష్ట్ర నాయకులు లక్కిరెడ్డి తిరుమల రెడ్డి, తోట స్వరూప, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, బిందెవరపల్లి మండలాల బీజేపీ అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, దంచానల శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్, శ్రీరామోజు శ్రీనివాస్ తో పాటు వివిధ రాష్ట్ర, జిల్లా బాధ్యతల్లో ఉన్న నాయకులు గుగ్లోత్ తిరుపతి నాయక్, తక్కళ్లపల్లి సంపత్ రావు, లకావత్ శారద, మెడబోయిన స్వరూప, బానాల జయలక్ష్మి, షణ్ముఖి, వెల్దండి రాజేంద్రప్రసాద్, బొల్లి శ్రీనివాస్, పిల్లి నర్సయ్య, మదన్మోహన్ రెడ్డి, జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, తగురం లక్ష్మణ్, మ్యాకాల సురేందర్ రెడ్డి, కాతాం రాజశేఖర్ రెడ్డి, నాగు అజయ్, కంది సత్యనారాయణ రెడ్డి, బైరం అనిల్, మడక రవికుమార్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు ఆయా మండలాల ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సేవా జ్యోతి యాత్రను విజయవంతం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి సేవా జ్యోతి ర్యాలీని విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున తరలివెళ్లిన కరీంనగర్ పార్లమెంట్ హుస్నాబాద్ అసెంబ్లీలోని ప్రతి బీజేపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు కేంద్రమంత్రి బండి సంజయన్న గారు తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజాసేవ స్ఫూర్తితో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు

మహబూబ్‌నగర్ నగరానికి ట్యాంక్ బండ్ తలమానికం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

-దసరా కానుకగా ఎంటర్‌టైన్‌మెంట్ జోన్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా ప్రారంభం.

-రూ.1.50 కోట్లతో మహబూబ్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణ.

-శిల్పారామంలో చేతివృత్తుల విక్రయ కేంద్రాల ప్రారంభం.



మహబూబ్ నగర్. అక్టోబర్ 07 (మీడియా టుడే):-

దసరా సెలవుల్లో నగరవాసులు కుటుంబ సమేతంగా ఆహ్లాదంగా గడిపేందుకు మహబూబ్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై ఆధునిక వసతులతో కూడిన ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై రూ.1.50 కోట్ల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు, నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ ప్లే ఏరియాను ఆయన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర ప్రజలకు ఉదయం, సాయంత్రం వాకింగ్, యోగా, సామాజిక సమావేశాల కోసం ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో అధునాతన పార్కులు, పిల్లల ఆట పరికరాలు, రమణీయమైన లైటింగ్ వంటి మౌలిక వసతులు కల్పించినట్లు వివరించారు. దసరా పండుగ సెలవులు ప్రారంభమయ్యే నాటికే పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు అహర్నిశలు శ్రమించారని ప్రశంసించారు. ట్యాంక్‌బండ్ సుందరీకరణ ఇది తొలి దశ మాత్రమేనని, రానున్న రోజుల్లో ఆనుకుని ఉన్న ఇతర పరిసరాలను సైతం మరింత విస్తృతంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నగరానికి ఈ ప్రాంతాన్ని తలమానికంగా నిలిపి, ప్రజలందరూ గర్వపడేలా తీర్చిదిద్దడమే తమ సంకల్పమన్నారు. ఈ ప్రాజెక్టుకు ముడా చైర్మన్ తన నిధుల నుంచి కేటాయింపులు చేసి సహకరించారని తెలిపారు. పచ్చదనం నిరంతరం కళకళలాడేందుకు డ్రిప్, వాటర్ స్ప్రే వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఎంతో వ్యయంతో అభివృద్ధి చేసిన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు పరిశుభ్రంగా కాపాడుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్కులో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించాలని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం, సెక్యూరిటీ కోసం ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. అనంతరం ట్యాంక్‌బండ్ సమీపంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేతివృత్తుల విక్రయ కేంద్రాలను ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. సెలవుల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి ఈ సౌకర్యాలను ఆస్వాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, స్థానిక కార్పొరేటర్ జాహీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్య ర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, నాయకులు ఫయాజ్, మైత్రి యాదయ్య మరియు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

దేవీ నవరాత్రి వేడుకల్లో కఠిన భద్రతా చర్యలు చేపట్టాలి

బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 7

హైదరాబాద్ నగరంలో రాబోయే నవరాత్రి, దాండియా, గర్బా వేడుకలను పురస్కరించుకుని తగిన భద్రత మరియు నియంత్రణ చర్యలు చేపట్టాలని బజరంగ్ సేన తెలంగాణ విభాగం అధికారులను కోరింది. ఈ మేరకు బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, కొండల్ రెడ్డి మరియు ఇతర బృందం సభ్యులతో కలిసి నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ఐపిఎస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేడుకలు జరిగే ప్రాంతాల్లో మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విస్తృతంగా సిసిటివి (జజుఎ) నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జనసమూహ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అనుమతించిన సమయ వేళలు మరియు శబ్ద కాలుష్య నిబంధనలను నిర్వాహకులు ఖచ్చితంగా పాటించేలా చూడాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ:"నవరాత్రి ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య, ప్రశాంతమైన మరియు సురక్షితమైన వాతావరణంలో జరగాలన్నారు. ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళల రక్షణే ప్రతి ఒక్కరి ప్రాధాన్యత కావాలి.""శబ్ద నియంత్రణ నిబంధనలు మరియు అనుమతించిన సమయ వేళలను ఎలాంటి వివక్ష లేకుండా అన్ని కార్యక్రమాలు, వ్యాపార సంస్థల వద్ద ఏకరూపంగా అమలు చేయాలి."పండుగ సమయాల్లో శాంతిభద్రతలు, ప్రజా రక్షణకు భంగం కలగకుండా అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందిస్తామని బజరంగ్ సేన ప్రతినిధులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.


మల్లంపల్లి మండలంలో భూములు, మైనింగ్‌పై సమగ్ర సర్వే చేయాలి

మల్లంపల్లి అక్టోబర్ 07 (మీడియా టుడే):



మల్లంపల్లి మండలంలోని రామచంద్రాపురం తదితర ప్రాంతాల్లో అసెస్‌మెంట్ భూములు, ప్రభుత్వ భూములు, మైనింగ్ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని బాతోజు ద్రోణాచారి డిమాండ్ చేశారు. సర్వే నంబర్ల వారీగా భూముల విస్తీర్ణం, భూమి స్వభావం, ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయనే వివరాలను ప్రజలకు బహిరంగంగా వెల్లడించాలని కోరారు.ప్రభుత్వ, అసెస్‌మెంట్ భూములు ఆక్రమణలకు గురై ఉంటే వాటిని గుర్తించి చట్టప్రకారం కబ్జాలు తొలగించి భూములను పరిరక్షించాలని అన్నారు. మైనింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో అనుమతించిన విస్తీర్ణం, తవ్వకాల అనుమతించిన లోతు వివరాలను మైనింగ్ శాఖ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనుమతించిన లోతు కంటే అధికంగా తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.మైనింగ్ తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయా, రైతుల బోర్లు, తాగునీటి వనరులు, వ్యవసాయ భూములపై ప్రభావం పడుతోందా అనే అంశాలపై శాస్త్రీయ అధ్యయనం నిర్వహించి నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభావం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే ఉమ్మర్‌ఖాన్ పేరుతో ఉన్న భూములకు సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లు, హక్కుల వివరాలను రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. భూముల రికార్డుల్లో అక్రమాలు ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మైనింగ్ శాఖల సంయుక్త బృందంతో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, భూముల సర్వే, మైనింగ్ అనుమతులు, తవ్వకాల లోతు, భూముల ఆక్రమణలకు సంబంధించిన పూర్తి వివరాలను పారదర్శకంగా ప్రజలకు వెల్లడించాలని బాతోజు ద్రోణాచారి డిమాండ్ చేశారు. అసెస్‌మెంట్ భూముల పరిరక్షణకు రెవెన్యూ చట్టాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను అధికారులు స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక చేయూత



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 7:

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన కనికరపు అంజలి ఇటీవల వెలువడిన నీట్ పరీక్ష ఫలితాలలో రామగుండం సింగరేణి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. కాని చదువు కొరకు అంజలి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఇంచార్జి పుప్పాల శ్రీనివాస్ (రిటైర్ ట్రాన్స్ఫోర్ట్ డిప్యూటీ కమిషనర్) బుధవారం అంజలికి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పూరేళ్ల ప్రశాంత్, మండల అధ్యక్షులు ఆకుల మహేష్, జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, కార్యదర్శి జంబర్తి దివాకర్, మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 7:

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన రవీందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా కాలుకు శాస్త్ర చికిత్స జరిగింది. రవీందర్ తో ప్రభుత్వ పాఠశాలలో 2001-22 విద్యా సంవత్సరంలో చదువుకున్న చిన్ననాటి మిత్రులు అంతా ఒక్కటై తోటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. బుధవారం రవీందర్ కు మిత్రులు 21వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం మారుతున్న సమాజంలో ఆర్థిక వ్యత్యాసాల మధ్య ప్రేమ, స్నేహ సంబంధాలు క్షీణించిపోతున్న తరుణంలో స్నేహితులు...తోటి స్నేహితుడు కుటుంబానికి అండగా నిలవడం పట్ల గ్రామస్తులు, నాయకులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు వాసరి రవి, ద్యాగ రమేష్, అయిండ్లనీ జీవన్ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్, పందిరి శ్రీనివాస్, ఎనుగంటి రవి, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించడంలో
పిఏసిఎస్ లు ముందుండాలి

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 7:

రైతు సమస్యలు పరిష్కరించడంలో పిఏసిఎస్ లు ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంఇటిక్యాల పిఏసిఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై బాధ్యతలు స్వీకరించిన పిఏసీఎస్ చైర్మన్ మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్ కు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందించాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో పీఏసీఎస్‌లు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రవీంద్రరావు, పాక్స్ చైర్మెన్లు ఏనుగు మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్, నాయకులు మోర హన్మాన్లు, కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, ముఖీద్, పాక్స్ డైరెక్టర్లు ఎలేటి జిలందర్ రెడ్డి, నాగిరెడ్డి నర్సరెడ్డి, శంకర్, సిరికొండ శంకర్, బూసవేని రమేష్, సురకంటి రాజు, మారాసు గంగారాజం, మారంపల్లి రాజు, నాయిని దేవయ్య, గుండా వెంకయ్య, జగడం అనంతస్వామి, పోతరాజు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దినేష్ కులాచారి అహంకారపు మాటలు మానుకోవాలి



నిజామాబాదు అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):

ఈరోజు ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్ ను సమర్థిస్తున్న నిజామాబాద్ బీజేపీ అజ్ఞాన బీజేపీ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే లు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారనీ అలాగేబిజెపి జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఇటీవల మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కుక్కలు అని సంబోధించడం జరిగిందని, దినేష్ కులాచారి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, మీలాగా అధికారం కోసం పాకులాడుతూ గుంట నక్కల్లాగా పార్టీలను మార్చే నీచ సంస్కృతి మాది కాదు అని అన్నారు. దేశాన్ని రక్షించడంలో గాని ,దేశ ప్రజల ఓట్లను రక్షించడంలో గాని కాంగ్రెస్ నాయకులు కాపలా కుక్కల లాగా ఉంటారని, దేశ ప్రజలకు విశ్వాసాన్ని చూపడంలో కూడా కుక్కకు ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని , ప్రేమ మేము చూపుతామని, మరొకసారి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాక్యాలు చేస్తే మీరు రోడ్డుపై తిరిగే సమయంలో కుక్కలు అంటే గ్రామ సింహాలే కదా ఆ గ్రామ సింహాలే సింహాలై మీపై తిరగబడి మీ పిక్కలని బొక్కలను ఊడగొట్టి రోడ్డపై పరిగెత్తిస్తామని, దేశ ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే మీ బీజేపీ నాయకుల ఇండ్లను కాంగ్రెస్ ముట్టడి చేస్తుందని, ఇప్పటికైనా దినేష్ కులాచారి అహంకారపు మాటలు మానుకోవాలని, స్థాయిని మరిచి బుద్ధిలేని మందబుద్ధుడిలా మాట్లాడడం మానుకోవాలని బొబ్బిలి రామకృష్ణ హితవు పలికారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 7:

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కిష్టంపేటలో 10లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, అల్లిపూర్ లో 10లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, సర్పంచులు ఆకుల అంజన్న గౌడ్, ఎంబారీ గౌతమి వెంకట రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు తంగెళ్ల రమేష్, ఏనుగు మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, ముఖీద్, సాగర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో బుధవారం పట్టణ మండలానికి చెందిన 26మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 26.03 లక్షల విలువైన చెక్కులను... 101మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 38లక్షల 40వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవం తంగా అమలు చేస్తోందని....ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మీ పథకం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, పీఏసీఎస్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్, కౌన్సిలర్లు మచ్చ గంగలక్ష్మి, పల్లికొండ గంగాధర్, కూనరపు మానస, కో-ఆప్షన్ ఇర్ఫాన్, కోల శ్రీనివాస్, వాసం రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ గారి 25 ఏళ్ల పాలనా ప్రస్థానం భారత రాజకీయాల్లో నవశకం

-బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాదు అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధ ప్రజాప్రతినిధిగా (ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా) ప్రజాజీవితంలో విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన పాత గంజి ప్రాంగణంలో నిర్వహించిన "వికసిత్ భారత్" సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. సభ అనంతరం పాత గంజి (కిసాన్ గంజి) నుండి శివాజీ చౌక్ (== చౌరస్తా) వరకు భారీ 'సేవా జ్యోతి కలశ యాత్ర' బైక్ ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ...శ్రీ నరేంద్ర మోదీ 25 ఏళ్ల పరిపాలనా ప్రస్థానం భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నవశకానికి నాంది పలికిందని కొనియాడారు.జీవితంలో ఎన్నడూ బ్యాంకు గుమ్మం తొక్కని కోట్లాది మంది నిరుపేదలకు జన్ ధన్ ఖాతాలు తెరిపించి దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశారు.కట్టెల పొయ్యి పొగతో అనారోగ్యం బారిన పడుతున్న కోట్లాది మంది పేద తల్లులు, అక్కాచెల్లెళ్లకు 'ఉజ్వల' గ్యాస్ కనెక్షన్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు.పీఎం ఆవాస్ యోజన' ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడంతో పాటు, 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా నేరుగా అన్నదాతల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు.గతంలో ఉగ్రవాదులు దాడులు చేస్తే శాంతి చర్చల పేరిట కాలయాపన చేసేవారని, కానీ నేడు మోదీ నాయకత్వంలో సరిహద్దులు దాటి సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిన బలమైన సైనిక సత్తాను ప్రపంచానికి చాటామని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాష్ట్రంలో ఎటువంటి అవినీతి లేని పారదర్శక డబుల్ ఇంజిన్ పాలన తీసుకురావడానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు."సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' మంత్రంతో దేశాన్ని ప్రపంచ అగ్రపీఠం వైపు నడిపిస్తున్న మోదీ కి సారంగాపూర్ ఆంజనేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.సేవా సంకల్ప్ అభియాన్' -- 'ఆంగన్ మిలన్ సేవ' కార్యక్రమంలో భాగంగా ఇందూర్ అర్బన్ నియోజకవర్గంలోని అంగన్‌వాడీ టీచర్‌లకు దినేష్ పటేల్ కులాచారి , పల్లె గంగారెడ్డి , మహిళా మోర్చ నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశాం.జాతీయ పసుపు బోర్డు చైర్మన్ శ్రీ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ...ప్రపంచంలోనే ఏ నాయకుడికి సాధ్యం కాని రీతిలో అలుపెరుగని ప్రజాసేవ చేస్తున్న ఏకైక కర్మయోగి శ్రీ నరేంద్ర మోదీ గారని అన్నారు.దీపావళి వంటి పండుగలను సైతం స్వంత కుటుంబంతో కాకుండా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికుల మధ్య గడుపుతూ, 140 కోట్ల భారతీయుల రక్షణ, క్షేమం కోసం రోజుకు 18 గంటలకు పైగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.ప్రపంచస్థాయి ఎక్స్‌ప్రెస్‌వేలు, అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయాలు, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'వందే భారత్' రైళ్లు నవభారత అభివృద్ధి వేగానికి అద్దం పడుతున్నాయని చెప్పారు.



దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతీయ రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల విస్తరణను మోదీ గారు శరవేగంగా పూర్తి చేయిస్తున్నారని కొనియాడారు.2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అగ్రరాజ్యంగా మార్చడమే లక్ష్యంగా మోదీ గారు 'వికసిత్ భారత్' వైపు అడుగులు వేయిస్తున్నారని, స్వయం సమృద్ధ, స్వావలంబన కలిగిన దేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో గద్దె భూమన్న, కచ్చెట్టి గంగాధర్ , భారత్ రెడ్డి, నగ్గెల్ల లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, న్యాలం రాజు, రాంచందర్, సురేంధర్, బొబ్బిలి వేణు, విజయ్ కృష్ణ, ఓం సింగ్, పిల్లి శ్రీకాంత్, వంశీ గౌడ్, జిల్లా పదాధికారులు, కార్పొరేటర్లు మండల అధ్యక్షులు, బిజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బహిష్కరణలపై రాష్ట్ర బీ.సీ కమిషన్ కు ఫిర్యాదులు

విజ్ఞాపనలు సమర్పించిన బాధితులు



నిజామాబాదు అక్టోబర్ 07 (మీడియా టుడే ప్రతినిధి):

సామాజిక బహిష్కరణ ఉదంతాలపై తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలో సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం బుధవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధితులతో భేటీ అయ్యింది. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ ప్రతినిధులను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాంఘిక, కుల బహిష్కరణలకు గురైన బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కమిషన్ చైర్మన్, సభ్యులకు లిఖితపూర్వకంగా విజ్ఞాపనలు సమర్పించారు. బాధితులు నిర్భీతితో, స్వేచ్ఛగా వారి అభిప్రాయాలను వెల్లడించేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. దీంతో జిల్లాలోని ఆయా ప్రాంతాలలో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట కొనసాగుతున్న అరాచకాల గురించి, సామాజిక బహిష్కరణ ఘటనలను బాధితులు కమిషన్ కు ఏకరువు పెట్టారు. బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారు, ప్రజా సంఘాల ప్రతినిధులు సైతం హాజరై రాతపూర్వకంగా విజ్ఞాపనలు కమిషన్ కు అందిస్తూ, మౌఖికంగా కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. సాంఘిక బహిష్కరణలపై ఫిర్యాదులు సమర్పించేందుకు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీల అరెస్టును నిరసిస్తూ
హుస్నాబాద్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

ఓటరు సవరణ ప్రక్రియను పేరుతో ఎన్నికలను అపహాస్యం చేశారని ,సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనసీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ బీజేపీ ఏజెంట్ లాగ వ్యవహరిస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని నిరసన జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన తెలుపుతున్న లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి సభ్యుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అని విమర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్నిరసనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు ముఖ్య నేతలుమంత్రి పొన్నం ప్రభాకర్ఈరోజు మహాత్మా గాంధీజీ సాక్షిగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని సంకల్పంతో ఇక్కడ నిరసన తెలుపుతున్నాం ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. అదే విధంగా ఈరోజు మరోసారి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న పరిస్థితుల్లో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉంది. కానీ ఎన్నికల ప్రక్రియలో ఓట్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరింది. అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.అందుకే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు "ఓటు బచావో - దేశ్ బచావో" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారు, ప్రియాంకా గాంధీ గారు, మల్లికార్జున ఖర్గే గారు, కేసీ వేణుగోపాల్ గారు తదితర నాయకులను అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల గొంతుకను అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచలేరు.ఈ అరెస్టులకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి గారు కూడా ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని అరెస్టులను ఖండించారు.మనమందరం కూడా ఈరోజు ఇక్కడ గాంధీజీ సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన వ్యక్తం చేస్తున్నాం.రాజీవ్ గాంధీ గారి హయాంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించబడింది. ఆ ఓటు హక్కు ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య గుర్తింపు. అలాంటి ఓటును ఎవరైనా అక్రమంగా తొలగిస్తే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది.అందుకే ఈ ఉద్యమం కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. ఇది ప్రతి ఓటరు హక్కుకు సంబంధించిన ఉద్యమం. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఈ విషయం తెలియాలి.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి. ఎన్నికల సంఘం బాధ్యత ఓట్లను తొలగించడం కాదు; అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేసి, ఓటర్ల జాబితాను పారదర్శకంగా నిర్వహించడం.గతంలో కూడా ఓటర్ల జాబితాల సవరణలు జరిగాయి. కానీ ఇప్పుడు లక్షలాది ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తమ ఓటు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి.ఈరోజు మనతో కలిసి నర్సారెడ్డి గారు, స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. పట్టణ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ సందేశాన్ని గ్రామగ్రామాన, ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు సంఘటిత... సంఘటితంగా పోరాడాలి.మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు మనకు ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని అందించారు. వారి విగ్రహాలకు నివాళులర్పిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన పోరాటాన్ని మరింత బలోపేతం చేద్దాం.మన హక్కులను కాపాడుకుందాం.

మన ప్రజల హక్కులను కాపాడుకుందాం.మన ఓటు హక్కును కాపాడుకుందాం.రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. ఎంపీలను, ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి వారి గొంతును అణచివేయడం నియంతృత్వ వైఖరికి నిదర్శనం.అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ఓటు బచావో - దేశ్ బచావో!ఓటు బచావో -దేశ్ బచావో!ఓటు బచావో - దేశ్ బచావో!